**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 07-05-2025 | సంపుటి : 11 | సంచిక : 105 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# నవజాత సంరక్షణకు కొత్త ఊపిరి..బేబీ కిట్ పథకం పునరుద్ధరణ



ఏపీలో తల్లుల, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన బేబీ కిట్ పథకాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా, తల్లులకు, వారికి పుట్టిన శిశువులకు అవసరమైన 11 వస్తువులను అందించనున్నారు. ఈ బేబీ కిట్ తల్లుల, శిశువుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో దోమ తెరతో కూడిన బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సోప్, సోప్ బాక్స్, బేబీ రాటిల్ టాయ్ వంటి 11 వస్తువులు ఉంటాయి. ఈ వస్తువులు తల్లులకు, వారి శిశువులకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి.ప్రభుత్వ ఆసుపత్రుల్లో..ప్రస్తుతం రాష్ట్రంలో సగానికి పైగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా బేబీ కిట్లు పంపిణీ చేయడం ద్వారా, తల్లులు, శిశువులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ పథకం ద్వారా, తల్లులు తమ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి అవసరమైన వస్తువులను పొందగలుగుతారు. ఒక్కో బేబీ కిట్ పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,410 ఖర్చు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా తల్లుల, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడడం, వారి సంక్షేమాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేయనుంది.గతంలో ఉన్న పథకం2014-19 మధ్య అమలు చేసిన ఈ పథకం, ప్రజాదరణ పొందిన పథకంగా గుర్తించబడింది. అయితే, వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ఇప్పుడు, కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరించడం ద్వారా, తల్లుల, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటం మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులను ప్రోత్సహించనున్నారు. తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన వస్తువులను అందించడం ద్వారా, ప్రభుత్వం వారి సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని చెప్పవచ్చు.ఈ పథకం కేవలం బేబీ కిట్ల పంపిణీ వరకు మాత్రమే పరిమితం కాదు. రాష్ట్ర ప్రభుత్వం తల్లుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాలు, తల్లుల ఆరోగ్యాన్ని కాపాడటానికి, శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, సమాజంలో వారి ఆరోగ్య సాంప్రదాయాలను ప్రోత్సహించడానికి రూపొందించబడ్డాయి.

# బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రకం: మోదీ

న్యూఢిల్లీ: భారత్-బ్రిటన్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ వాణిజ్య ఒప్పందంపై అవగాహన కుదిరినట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఇది చారిత్రక ఒప్పందమని హర్షం వ్యక్తం చేశారు."భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ ఒప్పందం ఉభయదేశాలకు ప్రయోజనకరం. ఇదొక చారిత్ర మైలురాయి. ఇది ఇరుదేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకుంది. వాణిజ్యం, పెట్టుబడులు, వృద్ధి, ఉద్యోగాలను కల్పన, ఆవిష్కరణలను మరింతగా పాదుకొలుపుతుంది. త్వరలోనే బ్రిటిష్ ప్రధాని కీర్




స్టార్మర్‌కు భారత్‌లో ఆహ్వానం పలికేందుకు ఎదురుచూస్తున్నా" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.కాగా, భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడానికి మూడేళ్ల పట్టింది. మోదీ, బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అక్టోబర్ 2022 నాటికి దీనిపై ఒక ముగింపునకు రావాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. అప్పట్నించి పలుమార్లు సంప్రదింపులు జరిగాయి. ఆల్కహాల్, ఆటోమొబైల్స్‌పై సుంకాలు సహా సహా పలు అంశాలపై భిన్నాభిప్రాయాలు, యూకే రాజకీయ పరిణామాలతో జాప్యం జరుగుతూ వచ్చింది.

# కొత్త రేషన్ కార్డుల జారీకి నేటి నుంచి దరఖాస్తులు

## క్యూఆర్ కోడ్‌తో కొత్త కార్డుల జారీ

## మార్పులు,చేర్పులకు కూడా అవకాశం: నాదెండ్ల



అమరావతి,మే 6: రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు. రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. అని మనోహర్ పేర్కొన్నారు.అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై కీలక నిర్ణయం

అమరావతి, మే 05: గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. వాటిలో అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 194 కోట్లు మంజూరు చేసేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చిందన్నారు. తొమ్మిది టవర్లలో నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు అనుమతి సైతం ఇచ్చిందని తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్డీయే 47వ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అంతకు ముందు జీవోఎం కూడా సమావేశమై.. రాజధానిలో భూ కేటాయింపులపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను మంత్రి పి నారాయణ వెల్లడించారు. రూ. 517 కోట్లతో టెండర్లకు అనుమతి ఇచ్చిందని చెప్పారు. మొత్తంగా రూ. 1732. 31 కోట్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అలాగే 190 ఏంఎల్డీల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 568. 57 కోట్లతో టెండర్ పిలిచామన్నారు. 15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అందుకు రూ. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఇక 3. 5 కిలోమీటర్ల ఈ3 రోడ్డు ఎలివేటెడ్ రోడ్డుకు సైతం అనుమతి ఇచ్చిందని ఆయన వివరించారు.ఈ 15,13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. వీటిని రూ.70, రూ.387 కోట్లలో చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందని



తెలిపారు. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అయితే లా యూనివర్సిటీకి 50 ఎకరాలు.. క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు.. బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీకి 6 ఎకరాలు కేటాయింపులు చేయాలని నిర్ణయించామని చెప్పారు.గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0. 40 ఎకరాల కేటాయించామన్నారు. ఐఆర్‌సిటీసికి ఎకరా భూమి కేటాయింపు చేశామని తెలిపారు. ఈ రోజు 7 సంస్థలకు భూ కేటాయింపులను మంత్రుల కమిటీ నిర్ణయించిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని చెప్పారు. ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు జరిగాయని మంత్రి పి.నారాయణ వివరించారు.

# సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ

అమరావతి,మే6: ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.




# రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం..

## రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం..

న్యూఢిల్లీ: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు.

# వైద్యులపై హెల్త్ మినిస్టర్‌కు ఫిర్యాదు.. విచారణకు ఆదేశం

అమరావతి,మే 06: జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఆ జాబితాలో వైద్య ఆరోగ్య శాఖ సైతం ఉంది. ఆ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న రోగిని పట్టించుకోకుండా.. ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసేందుకు వెళ్లిన ఇద్దరు ప్రభుత్వ వైద్యులపై శాఖ



పరమైన సమగ్ర విచారణకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ మంగళవారం ఉన్నతాధికారులను ఆదేశించారు.2022లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.చక్రధర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (అనస్థీషియా) డాక్టర్ ఎస్.రాకేష్ విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఓ రోగిని సదరు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకు వచ్చారు. అతడికి చికిత్స చేయకుండా.. అదే సమయంలో ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక రోగికి ఈ వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు.అయితే ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందిన రోగి.. కొద్ది రోజుల తర్వాత మరణించాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు.. ఈ ఇద్దరి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మరణించారని ఆరోపించారు.

# సంపాదకీయం

బుధవారం 07-05-2025

## ముప్పేట దాడికి రెడీ అవుతున్న భారత్

భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాల్లో మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం మే 7, 2025న ప్రజా రక్షణ కోసం సమర్థవంతంగా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశించింది.హల్గామ్‌లో దాడి చేసిన వారి దాక్కున్న ప్రదేశాలు బయటపడ్డాయి. ఉగ్రవాదుల కోసం అన్వేషణ ఇప్పుడు 54 మార్గాలపై దృష్టి సారించింది. బైసరన్ లోయ నుండి 54 మార్గాలు వేర్వేరు దిశల్లో వెళ్తాయి. ఈ మార్గాల్లో కొన్ని దట్టమైన అడవులు, పర్వతాల వైపు పైకి వెళ్తాయి. మరికొన్ని మార్గాలు మైదానాలలో క్రిందికి వెళ్తాయి. ఈ మార్గాలు కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాలకు అనుసంధానించబడి ఉన్నాయిఈ అటవీ రహదారులలో సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసుల భారీ ఆపరేషన్ జరుగుతోంది. ఇప్పటికే చాలా మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లను అరెస్టు చేశారు. భద్రతా దళాలు వారిని శోధన కార్యకలాపాల కోసం అడవులకు తీసుకెళ్తున్నాయి. అనేక చోట్ల దాక్కున్న ప్రదేశాలు కూడా కనుగొన్నారు. కానీ చాలా కాలంగా వాటిలో ఎవరూ నివసించడంలేదు. మూలాల ప్రకారం, ఉగ్రవాదులు ప్రస్తుతం అడవిలోని ఒక రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు తెలుస్తోందిఇప్పటివరకు, కేవలం ముగ్గురు ఉగ్రవాదులు మాత్రమే పహల్గామ్ కాల్పుల్లో పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. మిగిలిన కొంతమంది ఉగ్రవాదులు వెనుక నుండి సహకరించినట్లు భావిస్తున్నారు. ఉగ్రవాద దాడికి ముందు, పర్యాటక ప్రదేశాలపై రెక్కీ నిర్వహించిన దుండగులు, అదును చూసి కాల్పులకు తెగబడినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. కాగా, పహల్గామ్‌లో వివిధ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడి వచ్చే వారే లక్ష్యంగా దాడికి పాల్పడ్డారు ఉగ్రవాదులు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో నిరాయుధులైన ప్రజలు లక్ష్యంగా చేసుకున్నారు. ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు ప్రజలను వారి మతం గురించి అడిగిన తర్వాత చంపారు. ఈ దాడిలో, 26 మంది అమాయకులైన పర్యాటకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంది. దీంతో పాటు, ఉగ్రవాద నిర్మూలన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. గతంలో అరెస్టు చేసిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను ఎన్ ఐఏ విచారించి, ఆధారాలను సేకరిస్తోంది. ఇదిలావుంటే, ఇప్పటికే ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. టీఆర్ ఎఫ్ అనేది లష్కరే తోయిబా అనుబంధ సంస్థ. మరో వైపు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి అనంతరం ఏర్పడిన ఉద్రిక్తల మధ్య భారత్ కు ప్రపంచదేశాల సపోర్టు లభిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని "హీనమైన చర్య"గా కఠినంగా ఖండించారు. ఈ దాడి బాధ్యులైన వారిని శిక్షించి తీరాలని అన్నారు. వ్లాదిమిర్ పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ఫోన్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాద దాడిపై దర్యాప్తులో రష్యా, చైనా ప్రమేయం ఉండాలని పాకిస్తాన్ కోరుకుంది. అయితే అనూహ్యంగా రష్యా భారత్ కు మద్దతు పలికింది. ఫోన్ కాల్‌లో భారతదేశాన్ని సందర్శించాలని ప్రధాని మోడీ ఇచ్చిన ఆహ్వానాన్ని అధ్యక్షుడు పుతిన్ అంగీకరించారు. ఈ విషయానని అధ్యక్ష అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. రష్యా, భారతదేశం మధ్య సంబంధాలు డైనమిక్‌గా అభివృద్ధి చెందుతున్నాయని ఇద్దరు నాయకులు నొక్కి చెప్పారని క్రెమ్లిన్ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ అత్యవసర అభ్యర్థన తర్వాత జఔ భద్రతా మండలి సోమవారం రహస్య సంప్రదింపులు జరపనుంది. ఈ సమావేశం ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయపడుతుందని ప్రస్తుతంకి అధ్యక్షత వహిస్తున్న గ్రీస్ భావిస్తున్నారు ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తూనే, పెరుగుతున్న ప్రాంతీయ ఆందోళనలను, భారతదేశం ఆగ్రహాన్ని ఐక్యరాజ్య సమితి పరిగణనలోకి తీసుకోవాల్సింది. జమ్మూ కాశ్మీర్‌లోని వహల్గావ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి లష్కర్-ఎ-తోయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పొందినట్లు ప్రకటించింది. తర్వాత దీనిని ఖండించింది. ఈ దాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. భారత్ ఇండస్ వాటర్స్ ఒప్పందాన్ని రద్దు చేయడం, అట్టారీ సరిహద్దు వాణిజ్యాన్ని నిలిపివేయడం, మరియు దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి చర్యలు తీసుకుంది. పాకిస్థాన్ ఈ ఉద్రిక్తతలను చర్చించడానికి ఒక అత్యవసర క్లోజ్డ్-డోర్ సమావేశాన్ని కోరింది భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్ దాడి , దాని తర్వాత భారత్ తీసుకున్న చర్యలు, వీటిలో ఇండస్ వాటర్స్ ఒప్పందం రద్దు మరియు సరిహద్దు వాణిజ్య నిలిపివేత వంటివి చర్చకు వచ్చే అవకాశంఉంది. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు. చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, యూఎస్ శాశ్వతసభ్య దేశాలు. పాకిస్థాన్ యూఎన్ రిప్రజెంటేటివ్ అసిమ్ ఇఫ్తికర్ అహ్మద్ పహల్గామ్ దాడిలో తమ ప్రమేయం లేదని ఖండిస్తూ, "తటస్థ దర్యాప్తు" కోసం పిలుపునిచ్చారు. భారత్ విదేశాంగ మంత్రి మిగిలిన భద్రతా మండలి సభ్య దేశాలతో సంప్రదింపులు జరిపారు. "ప్రచారం" కోసం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. భారత్ రష్యా, ఫ్రాన్స్, యూఎస్, యూకే, దక్షిణ కొరియా వంటి దేశాల నుండి మద్దతు కోరింది. ఎలాగోలా భారత్ తీసుకునే చర్యల నుంచి బయటపడాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది.


# సినిమాలను వదలని ట్రంప్



న్యూయార్క్, మే 6, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. విదేశాల్లో చిత్రీకరణ జరిగి అమెరికాలో విడుదలయ్యే సినిమాలపై 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయం హాలీవుడ్ చిత్ర పరిశ్రమను పునరుద్ధరించడంతోపాటు, అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతను కాపాడే లక్ష్యంతో తీసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే, ఈ నిర్ణయం అమలు సాధ్యాసాధ్యాలు, హాలీవుడ్‌పై దీని ప్రభావం గురించి చర్చలు ఊపందుకున్నాయి.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో "అమెరికన్ సినిమా పరిశ్రమ చాలా వేగంగా క్షీణిస్తోంది. ఇతర దేశాలు ఆకర్షణీయమైన పన్ను మినహాయింపులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో అమెరికన్ స్టూడియోలను, నిర్మాతలను తమ దేశాలకు ఆకర్షిస్తున్నాయి. ఇది జాతీయ భద్రతకు ముప్పు" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విదేశాల్లో చిత్రీకరణ జరిగిన సినిమాలపై 100 శాతం సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (జూఖీ మరియు వాణిజ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.ట్రంప్ లక్ష్యం స్పష్టం: అమెరికా గడ్డపై సినిమా చిత్రీకరణను ప్రోత్సహించడం, హాలీవుడ్‌ను మళ్లీ బలోపేతం చేయడం. ఆయన జనవరిలో మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వోయిట్‌లను హాలీవుడ్‌కు "స్పెషల్ అంబాసిడర్స్"గా నియమించి, పరిశ్రమను పునరుద్ధరించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారుకొన్నేళ్లుగా కెనడా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హంగేరీ వంటి దేశాలు ఆకర్షణీయమైన పన్ను రాయితీలు, ఆర్థిక సహాయంతో అమెరికన్ చిత్ర నిర్మాణ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, "అవతార్", "మిషన్ ఇంపాసిబుల్", "జేమ్స్ బాండ్" వంటి హాలీవుడ్ ఫ్రాంచైజీలు విదేశాల్లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ దేశాలు తక్కువ శ్రమ ఖర్చులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో నిర్మాణ బడ్జెట్‌ను తగ్గించే అవకాశం కల్పిస్తున్నాయి.లాస్ ఏంజిల్స్‌లో సినిమా నిర్మాణం గత దశాబ్దంలో సుమారు 40% తగ్గిందని ఫిల్మ్‌ఎల్‌ఏ నివేదిక తెలిపింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ భారీ పన్ను రాయితీల పథకాన్ని ప్రతిపాదించారు. అయినప్పటికీ, విదేశీ ప్రోత్సాహకాల ప్రభావం హాలీవుడ్‌ను విదేశాలకు ఆకర్షిస్తూనే ఉందిసినిమాలు భౌతిక వస్తువు లాగా కాకుండా, మేధో సంపత్తిగా గుర్తించబడే సేవలపై సుంకాలు విధించడం సాంకేతికంగా సంక్లిష్టమైన అంశం. ప్రస్తుతం సేవలపై సుంకాలు విధించే నియమం లేదు, మరియు 2026 వరకు డిజిటల్ వస్తువులపై వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిషేధం ఉంది. అంతేకాక, చాలా హాలీవుడ్ చిత్రాలు అమెరికాలో కొంత భాగం, విదేశాల్లో కొంత భాగం చిత్రీకరణ జరుపుకుంటాయి. ఈ పరిస్థితిలో ఏ సినిమాపై సుంకం విధించాలి, ఎలా అమలు చేయాలి అనే విషయంలో స్పష్టత లేదుఅంతేకాక, ఈ సుంకాలు విధించడం వల్ల ఇతర దేశాలు ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉంది. ఉదాహరణకు, చైనా ఇప్పటికే హాలీవుడ్ చిత్రాల విడుదలపై పరిమితులు విధించింది. ఇతర దేశాలు కూడా అమెరికన్ చిత్రాలపై సుంకాలు విధిస్తే, అంతర్జాతీయ బాక్సాఫీస్ ఆదాయం తగ్గే ప్రమాదం ఉంది, ఇది హాలీవుడ్ స్టూడియోలకు పెద్ద దెబ్బ.ట్రంప్ నిర్ణయం హాలీవుడ్‌ను బలోపేతం చేయడానికి బదులు, నష్టం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డిస్నీ, పారామౌంట్, వార్నర్ బ్రోస్ వంటి స్టూడియోలు కరోనా మహమ్మారి, 2023 హాలీవుడ్ సమ్మెల దెబ్బ నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అంతర్జాతీయ చిత్రీకరణ స్థలాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన నిర్మాణాన్ని అందిస్తాయి, ఇది స్టూడియోలకు ఆర్థికంగా లాభదాయకం.ఉదాహరణకు, "అవతార్: ఫైర్ అండ్ యాష్" న్యూజిలాండ్‌లో, "అవెంజర్స్: డూమ్స్‌డే" లండన్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ చిత్రాలపై సుంకాలు విధిస్తే, నిర్మాణ ఖర్చులు పెరిగి, టికెట్ ధరలు పెరిగే అవకాశం ఉంది, ఇది ప్రేక్షకులపై భారం పడుతుంది.ట్రంప్ విదేశీ చిత్రాలను "ప్రచారం"గా, "జాతీయ భద్రతకు ముప్పు"గా పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ చిత్రాలు సాంస్కృతిక ప్రభావాన్ని చూపుతాయని, అమెరికన్ విలువలను బలహీనపరుస్తాయని ఆయన వాదిస్తున్నారు. అయితే, అమెరికన్ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయని, హాలీవుడ్ ప్రపంచ మార్కెట్‌లో ఆధిపత్యం వహిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. 2024లో హాలీవుడ్ స్టూడియోలు ప్రపంచవ్యాప్తంగా ౹30 బిలియన్ల ఆదాయాన్ని ఆర్జించాయి.సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన విలియం రీన్ష్, ఈ వాదనను "అసమంజసం"గా అభివర్ణించారు. సినిమాలను జాతీయ భద్రతతో ముడిపెట్టడం న్యాయపరంగా సమర్థించడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.ట్రంప్ ప్రకటనతో హాలీవుడ్ స్టూడియోలు ఆందోళనలో ఉన్నాయి. సుంకాలు అమలైతే, విదేశీ చిత్రీకరణలపై ఆధారపడే పెద్ద బడ్జెట్ చిత్రాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటాయి. ఇప్పటికే చిత్రీకరణలో ఉన్న "డూన్: మెస్సీయా", "ది ఒడిస్సీ" వంటి చిత్రాలకు ఈ సుంకాలు వర్తిస్తాయా అనే సందేహం నెలకొంది. స్టూడియో ఎగ్జిక్యూటివ్‌లు ఈ నిర్ణయం గురించి స్పష్టత కోసం అత్యవసర సమావేశాలు నిర్వహిస్తున్నారుఈ సుంకాలు అమెరికన్ చిత్రాల అంతర్జాతీయ విడుదలను కూడా ప్రభావితం చేయవచ్చు. కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అమెరికన్ చిత్రాలకు విదేశీ పంపిణీ ఒప్పందాలు దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అమెరికాలో బోటు మునక.. ఇద్దరు భారతీయ చిన్నారులు మిస్సింగ్

న్యూయార్క్: అమెరికాలోని శాన్ డియాగో సిటీకి సమీపంలో ఉన్న పసిఫిక్ మహాసముద్ర తీరం వద్ద శరణార్థులు బోటు బోల్తా ఘటన చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో ఏడు మంది గల్లంతు అయ్యారు. అయితే ఆచూకీ లేనివారిలో ఇద్దరు భారతీయ చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. కాలిఫోర్నియాలోని శాన్ డియాగోకు 15 మైళ్ల దూరంలో 16 మందితో వెళ్తున్న బోటు బోల్తాపడినట్లు తెలిసింది.శాన్ ఫ్రాన్సిస్కోలో ఉన్న కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా బోటు మునక ఘటనపై స్పందించారు. ఈ విషాద ఘటనలో భారతీయ కుటుంబం ఉన్నట్లు చెప్పారు. భారతీయ మూలాలు ఉన్న ఇద్దరు పిల్లలు గల్లంతు అయినట్లు గుర్తించారు. అయితే వారి పేరెంట్స్ మాత్రం ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. స్థానిక అధికారుల సాయంతో భారతీయ కుటుంబానికి పూర్తి సహకారం




అందిస్తున్నట్లు కాన్సులేట్ పేర్కొన్నది. బోటులో అక్రమంగా మనుషుల్ని తరలిస్తున్నట్లు గుర్తించామని కోర్టు గార్డు అధికారులు చెప్పారు.

# సైదాపురంలో టెన్షన్

నెల్లూరు నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. ఇదే క్రమంలో చాలా కాలం తర్వాత రంగ ప్రవేశం చేసిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అక్రమ మైనింగ్ పై పోరాటానికి సిద్ధమని అక్రమ మైనింగ్ ఆపకుంటే 5 రోజుల్లో నేరుగా మైన్ లు వద్దకే వచ్చి నిరసన తెలుపుతానని చెప్పడం దీనికి కౌంటర్ గా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అనిల్ జైలుకు పోయేందుకు టైం దగ్గర పడిందని కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అనిల్ మరోసారి ఐదు రోజులు అవసరం లేదు అక్రమ మైనింగ్ జరిగే చోటకు నేరుగా ఏ క్షణమైన వచ్చే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం రావడంతో నెల్లూరు జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు, ఆత్మకూరు సబ్ డివిజన్లోని సైదాపురం పోలీస్ స్టేషన్ వద్దకు సమీప పోలీస్ స్టేషన్ అధికారులతో పాటు ప్రత్యేక దళాలను కూడా తరలిస్తున్నారు, దీంతో ఏ క్షణం ఏమవుతుందోనని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా టెన్షన్ వాతావరణం నెలకొంది....28రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.లారీ, ఆటో ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాల సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీకి చెందిన యువకుడు తల్లాడ మండలం గాంధీనగర్ గ్రామం వద్ద మామిడి కాయలు కొనుగోలు చేసి తిరిగి ఆటోలో వెళ్తున్నారు.ఈ క్రమంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ రెడ్డిగూడెం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టగా ఆలకుంట నవీన్ (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతని సోదరి ఆలకుంట అజితకు స్వల్ప గాయాలు అవడంతో 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ బి. కొండలరావు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూకంపం భయాందోళనలు


**ఐదు మాసాల్లో రెండుసార్లు భూ ప్రకంపనలు**

**తాజాగా భూ ప్రకంపనలు రెక్టర్ స్కేల్ పై 3.6గా నమోదు**

**భయంతో ఇళ్ళ నుంచి బయటకు పరుగులు తీసిన జనం**

**ఓవైపు ఉరుములు, మెరుపులతో పిడుగుల వర్షం, మరోవైపు భూ ప్రకంపనలు**

ఉత్తర తెలంగాణ ప్రజలను భూ ప్రకంపనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఐదు మాసాల్లో రెండుసార్లు ఉత్తర తెలంగాణ కేంద్రంగా భూ ప్రకంపనలు రావడం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఐదు మాసాల క్రితం డిశంబర్ 4న మేడారం కేంద్రంగా గోదావరి తీరం వెంబడి భూ ప్రకంపనలు వచ్చాయి. తాజాగా ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాలో స్వల్పంగా భూ ప్రకంపనలు వచ్చాయి. నిన్న సాయంత్రం 6 గంటల 50 నిముషాల 16 సెకండ్ల నుంచి 24 సెకండ్ల మధ్యలో రెండు సార్లు రెండు సెకండ్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. పలుచోట్ల ఇంట్లో సామాను కింద పడింది. భూకంపం విజువల్స్ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. అదే సమయంలో ఆకాశం నల్లటి మబ్బులతో మేఘావృతమై ఉరుములు మెరుపులతో పిడుగుల వర్షం కురిసింది. ఉరుములు మెరుపులు పిడుగులతో భూ ప్రకంపనలను పెద్దగా ఎవరు గుర్తించలేకపోయారు. సీసీ కెమెరాలో కదిలినట్లు విజువల్స్ రికార్డు కావడంతో అందరూ భూకంపం వచ్చిందని ఇళ్ళ నుంచి బయటకు పరుగులు తీశారు. బంధువులకు మిత్రులకు ఫోన్లు చేసి భూకంపం గురించి ఆరా తీశారు. కాస్త కదిలినట్లు అనిపించిందని ఒకరినొకరు తెలుసుకొని భయాందోళన చెందారు. ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ పార్ట్ ఆఫ్ నిజామాబాద్, మెదక్ జిల్లాలో భూ ప్రకంపనలు కనిపించాయి. గత నెల ఏప్రిల్ 10న వారం పది రోజుల్లో పెద్దపల్లి జిల్లా రామగుండం కేంద్రం భూకంపం వస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. కానీ అది వట్టి ప్రచారమేనని సైంటిస్టులు కొట్టిపారేశారు. కానీ ప్రచారం జరిగిన కొద్ది రోజులకు ఉత్తర తెలంగాణలో భూ ప్రకంపనలు రావడం సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. ఎప్పుడేం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ఉరుములు మెరుపులతో కాస్త కదిలినట్లు అయినప్పటికీ భూకంపంగా ముందుగా గుర్తించలేదని, కాసేపటికి తేరుకుని భూకంపం వచ్చినట్లు గుర్తించి భయపడ్డామని కొందరు తెలిపారు.




## నీట్ లో మార్కులు వచ్చాయని విద్యార్థిని ఆత్మహత్య

జగిత్యాలజగిత్యాల జిల్లాలో విద్యార్థిని బలిగొన్న నీట్ పరీక్ష...కీ విడుదలతో మార్కులు తక్కువ వస్థాయని మనస్థాపంతో విద్యార్థిని ఉరి వేసుకుంది. నీట్ పరీక్ష జగిత్యాల జిల్లాలో ఓ విద్యార్థి ప్రాణాలను బలిగొంది. ఈసారి పరీక్ష పేపర్ హార్డ్ గా రావడంతో మార్కులు తక్కువ వస్తాయని భావించిన విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన జంగా పూజ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నీట్ పరీక్ష సరిగా రాయలేదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందని పేరెంట్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా నీట్ పరీక్ష రాస్తున్న పూజకు ర్యాంకు రాకపోవడంతో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంది. ఆదివారం జరిగిన నీటి పరీక్ష కు హాజరయ్యారు. నిన్న నీట్ పరీక్షకు సంబంధించిన కీ విడుదల కావడంతో తక్కువ మార్కులు వస్తున్నట్లు భావించిన పూజ ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈసారి నీట్ పరీక్ష పేపర్ చాలా హార్డ్ గా వచ్చిందని, విద్యార్థులతోపాటు అధ్యాపకులు తెలిపారు. ఫిజిక్స్ చాలా టఫ్ గా ఉండడంతో మార్కుల స్కోర్ తగ్గే అవకాశం ఉండడంతో చాలామంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

## విశ్వభారతి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే.

గోదావరిఖని. గోదావరిఖనిలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నాడు గోదావరిఖని విశ్వ భారతి పాఠశాల కు చెందిన 10వ తరగతిలో అత్యధిక మార్పులు తెచ్చుకున్న విద్యార్థులకు దానికి ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాకూర్ విద్యార్థులకు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో 582 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన విద్యార్థులను మరియు 500 పై చిలుకు మార్కులు సాధించిన వారిని అభినందించారు. విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత స్థానాల్లో చేరాలని, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో ఇటువంటి విజయాలు ప్రతి విద్యార్థిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, వారికీ మరింత సహకారం అందించాలని నిర్ణయించారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో రేషన్ షాప్ ప్రారంభం.

కమాన్ పూర్ కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ములకలపల్లి లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి చొరవతో రేషన్ షాపు ప్రారంభమైందని కాంగ్రెస్ నాయకులు తీగల రాజయ్య గౌడ్ తెలిపారు. కాగా ముల్కలపల్లి వాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూలపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేవారు. దీంతో తీగల రాజయ్య తో పాటు ముల్కనపల్లి వాసులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా జిల్లా పౌర సరఫరాల అధికారికి దృష్టికి మరియు తహసిల్దార్ వాసంతికి వెంటనే ములకలపల్లి లో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని సంబంధిత డీలర్ కు తెలియజేయడంతో మంగళవారం రోజున ముల్కలపల్లి వాసులకు రేషన్ బియ్యాన్ని గ్రామంలో లబ్ధిదారులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో బోలెపల్లి దశావతారం గౌడ్ గాజుల సతీష్ తాళ్లపల్లి శ్రీనివాస్ మోత్కూరి కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ,జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్షకు, పెద్దపల్లి జిల్లా పావురా సరఫరాల అధికారి రాజేందర్ కు, కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి లకు తీగల రాజయ్య తో పాటు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# ఓవైపు గర్జిస్తున్న మేఘం.. మరోవైపు కంపిస్తున్న భూమి

హైదరాబాద్, మే 6, తెలంగాణలో రోజున ఆందోళనకర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మేఘుడు గర్జిస్తుండగా.. మరోవైపు భూమి కంపిస్తూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మధ్యాహ్నం వరకు భానుడు నిప్పుల వర్షం కురించగా.. సాయంత్రం సమయంలో ఇక ఇప్పుడు నా వంతు అన్నట్టుగా ఈదురుగాలులను వెంటేసుకుని వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. ఉరుములు మెరుపులతో వరుణుడికి మేఘుడు గట్టిగానే ఎలివేషన్ ఇచ్చాడు.

అంతేనా.. భానుడు నిప్పుల వర్షం కురిస్తుంటే.. నేను కేవలం వాన కురిపిస్తే ఎలా అనుకున్నాడో ఏమో.. వడగండ్ల వానతో విరుచుకుపడ్డాడు వరుణుడు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో భూప్రకంపనలు జనాలను మరింత భయాందోళనలకు గురి చేశాడు. భూప్రకంపనలతో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారుహైదరాబాద్ నగరంతో పాటు కరీంనగర్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా కరీంనగర్ నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 3 గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో మొదలైన వర్షం.. మెల్లగా ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లుగా మారి బీభత్సం సృష్టించింది. గంటల తరబడి వర్షం కురుస్తూనే ఉండటంతో.. జనాలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వర్షానికి తోడు బలమైన ఈదురుగాలులు వీయటంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది.అక్కడక్కడ పిడుగులు కూడా పడినట్టు సమాచారం. అటు వర్షం తగ్గక.. ఇటు కరెంట్ లేక.. జనాలు ఇక్కట్లు పడ్డారు. కుమురం భీం జిల్లా కేంద్రంలోనూ భారీ వర్షం కురిసింది.ఇక.. హైదరాబాద్‌లో వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. మధ్యాహ్నం భగభగమండిన ఎండ ఒక్కసారిగా చల్లబడి, ఆకాశం నల్లగా కమ్ముకుంది. ఆ తర్వాత మిన్ను విరిగి మీద పడ్డట్టుగా భీకరమైన ఉరుములు, మెరుపులతో వర్షం మొదలైంది.సికింద్రాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, పంజాగుట్ట, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుండపోత వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సరిగ్గా ఆఫీసుల నుంచి ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావటంతో.. తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షంతో ఉక్కిరిబిక్కిరి కాగా.. ఇదే నగరంలో మరికొన్ని ప్రాంతాల్లో చినుకు కూడా రాలకపోవటం గమనార్హం. హైదరాబాద్‌లో ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ జరుగుతుండగా.. ఆ మ్యాచ్‌కు వర్షం ఎలాంటి ఆటంకం కలిగించకపోవటం ఆశ్చర్యకరం. ఆ ప్రాంతంలో చినుకు కూడా పడకపోవటం విచిత్రమే. కాసేపటికి మళ్లీ అక్కడ కూడా వర్షం అందుకుందనుకోండి.అయితే.. వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురుస్తుండగా.. ఉత్తర తెలంగాణలో మరో భయం వెంటాడింది.

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంచిర్యాల జిల్లాలతో పాటు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం మండలాల్లో దాదాపు 10 సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.8గా నమోదైనట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. స్థానికులు చెబుతున్న దాని ప్రకారం రెండుసార్లు భూమి కంపించిన అనుభూతి కలిగింది.వర్షం చల్లదనాన్నిస్తే, భూమి కంపించడంతో ప్రజల్లో భయం నెలకొంది. ఈ రెండు అనూహ్య పరిణామాలతో సోమవారం రాత్రి హైదరాబాద్, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో విచిత్రమైన వాతావరణం నెలకొంది.

## హైడ్రాకు స్వచ్ఛందంగా ఫిర్యాదులు

### ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ముందుకు వస్తున్న ప్రజలు

హైదరాబాద్ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంతో హైడ్రాపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. దశాబ్దాల సమస్యలకు రోజుల్లో హైడ్రా పరిష్కారం చూపడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువులు, నాలాల కబ్జాలను చూసి తమకెందుకులే అనుకోకుండా.. హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. రహదారిపై ఉన్న ఆటంకాలను వదిలేసి.. చుట్టు తిరిగి వెళ్లే వారు.. ఇప్పుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి రాజమార్గంలో ప్రయాణించాలని చూస్తున్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో బాధితుల కంటే సామాజిక కోణంలో ఆలోచించేవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం 54 ఫిర్యాదులు ప్రజావాణికి వచ్చాయి. ఫిర్యాదులను హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు శ్రీ వర్ల. పాపయ్య గారు పరిశీలించారు. ఫిర్యాదు వెనుక ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్స్, సాటిలైట్ ఇమేజీలతో ఫిర్యాదులను పరిశీలించి తదుపరి చర్యలను సూచించారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూ ప్రకంపనలు..


### పరుగులు తీసిన ప్రజలు..

కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. సోమవారం సాయంత్రం జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాం దోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగు తుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగునెలలవ్యవధిలోఇలాభూమికంపించడం రెండోసారి కావడంతో స్థానికు లుతీవ్రఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే నిర్మల్‌జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.

## మారిన ఆరు కులాల పేర్లు..

హైదరాబాద్, మే 6, తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్‌కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది.కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు.ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది.పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్ఠి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిచ్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్ఠి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్‌కు ప్రతిపాదన రాగా.. త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు.కులం పేరు– కొత్త పేరుదొమ్మర కులస్తులు గాంద వంశీయుగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్ఠి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## గచ్చిబౌలిలో ఆక్రమణల తొలగింపు



హైదరాబాద్ మంగళవారం నాడు హైడ్రా గచ్చిబౌలిలో ఆక్రమణలను కూల్చివేసింది. సంధ్య కన్వెన్షన్ ప్రాంతంలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ సహకార సొసైటీ లే ఔట్ లో అక్రమ కట్టడాలను గుర్తించింది. లేఅవుట్ నామరూపాలు లేకుండా రోడ్స్, పార్క్ను కలుపుతూ పలు ఆక్రమణలు వెలిసాయి. అనుమతులు లేని కట్టడాలను హైడ్రా తొలగించింది. రోడ్డు లను ఆక్రమించి చేసిన నిర్మాణాలను చేపట్టారం టూ ఫిర్యాదులు అందాయి. లేఅవుట్లో మా ప్లాట్లు కనిపించకుండా నిర్మాణాలు చేపట్టారంటూ ప్లాట్ యజమానులు ఫిర్యాదులు చేసారు. సంధ్య కన్వెన్షన్ మినీ హాల్ తో పాటు , వంటగదులు, రెస్ట్ రూమ్ లను హైడ్రా తొలగించింది. లేఅవుట్ ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్ ను కూల్చివేసింది. జీ ప్లస్ 2 గా నిర్మించిన 3 ఐరన్ షడ్ లను తొలగించింది.

## పట్టణ నడిబొడ్డున భారీ వాహనాల తో సిమెంట్ దిగుమతులు...


### ట్రాఫిక్ జామ్. వాహనదారులకు ఇక్కట్లు..

జమ్మికుంట అసలే ఇరుకైన రోడ్డు అందులో పెద్ద పెద్ద లారీలతో సిమెంటు దిగుమతులు. ప్రయాణికులకు తీవ్ర ఇక్కట్లు, ట్రాఫిక్ జామ్. పట్టించుకోని సంబంధిత అధికారులు . జమ్మికుంట మండల కేంద్రంలో చుట్టూ అనేక చిన్న చిన్న పల్లెలు ప్రతిరోజు రైతులు ప్రజలు ఉదయం నుంచి రాత్రి వరకు జమ్మికుంట పట్టణంలో నిత్యవసరాల కొరకు జమ్మికుంటలో అతిపెద్ద పత్తి మార్కెట్ ఉన్నందున వేల సంఖ్యలో రైతులు జమ్మికుంటకు వస్తూ ఉంటారు ఇట్టి క్రమంలో జమ్మికుంట మెయిన్ రోడ్డుపై గతంలో వేసిన ఆర్.ఓ.బి. బ్రిడ్జి వలన జమ్మికుంట బస్టాండ్ నుండి మొదలుకొని రిలయన్స్ పెట్రోల్ పంపు వరకు ఆర్.ఓ.బి. బ్రిడ్జి పక్కన గల రోడ్డు అతి చిన్నగా ఉంటుంది,ఈ రోడ్డుపై చిన్న చిన్న వాహనాలు ఆటోలు కార్లు ప్రయాణించాలంటేనే ఇరుకుగా ఉండేటువంటి పరిస్థితిలో ఈ రోడ్డులో గల సిమెంటు వ్యాపారస్తులు ఊరు అవతల సిమెంట్ గోదాములు ఏర్పాటు చేసుకోవాలి కానీ వారి షాపుల వద్దనే సిమెంటు క్రయవిక్రయాలు చేస్తుండడంతో పెద్దపెద్ద సిమెంటు లారీలను సైతం వారి దుకాణాల ముందు నిలబెట్టి దర్జాగా సిమెంట్ బస్తాలు దిగుమతి చేస్తున్నారు. ఆ సమయంలో అటుగా వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అట్టి సమయంలో పెద్ద వాహనాల లారీ డ్రైవర్లు కానీ షాపు యజమానులు కానీ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు వాహనదారులకు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అతిగా ట్రాఫిక్ జామ్ అయినా కూడా సంబంధిత అధికారులు ట్రాఫిక్ నియంత్రించే జాడే లేదు. వాహనదారులు ఎవరికి వారే ట్రాఫిక్ ను క్లియర్ చేసుకొని వెళ్ళవలసినటువంటి పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోకి భారీ వాహనాలను లారీలను అనుమతించకూడదని భారీ వాహనాలను సిటీలోకి ప్రవేశించేందుకు వారికి ఒక సమయాన్ని ఏర్పాటు చేయాలని ఇలా ఎప్పుడు పడితే అప్పుడు సిటీ మధ్యలో లారీలు దిగుమతి చేయడం ట్రాఫిక్ చాలా ఇబ్బంది అవుతుందని చిన్నచిన్న ఆటోలు కార్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

## రేవంత్ క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి

నల్గొండ తెలంగాణ రాష్ట్ర ఖజానా దివాలా తీసిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై.. మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ చేతగాని అసమర్థత పాలన చేస్తున్నాడని.. ఒక్క క్షణం సీఎం గా ఉండే అర్హత లేదు.. వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఓనమాలు రాని వాడు.. పదో తరగతి చదివనట్లుంది రేవంత్ తీరు అని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి డోకా లేదని.. రేవంత్ కి పరిపాలన చేతకావట్లేదనేది ఆయన మాటలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అప్పులతో ఏర్పడిన తెలంగాణాను కేసీఆర్ రెండున్నర లక్షల కోట్ల ఆదాయం తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో.. రాష్ట్ర ఆదాయం తగ్గి.. మంత్రుల ఆదాయం పెరగడంతోనే అసలు సమస్య వస్తుందన్నారు. మాఫియాలా రాష్ట్ర ఆదాయం లూటీ చేసి ఢిల్లీకి మూటలు మోస్తున్నారని.. సీఎం పదవికి లంచాల కోసం మంత్రులు పోటీ పడి సంపాదిస్తున్నారనీ జగదీష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

## తెలంగాణలో మరో ఐదురోజులు వానలు..



తెలంగాణలో మరో ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మొన్నటి వరకు ఎండలు దంచికొట్టగా.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో మంగళవారం నుంచి శనివారం వర్షాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. రాబోయే మూడురోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో పలుచోట్ల గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు లు వీస్తూ.. వడగండ్ల వానలు పడే అవకాశాలున్నాయని హెచ్చరిం చింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వడగళ్ల వానలు పడుతాయని.. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని పేర్కొంది మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి సహా పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గురు, శుక్ర, శనివారాల్లో హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలతో వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో హైదరాబాద్, సిద్దిపేట, హన్మకొండ, భువనగిరి, వరంగల్, కామారెడ్డి, ములుగు సహా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసినట్లు టీజీడీపీఎస్ వివరించింది.

## కూకట్ పల్లి జోన్ లో జీహెచ్ఎంసి కమిషనర్ పర్యటన



హైదరాబాద్ కూకట్ పల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ మంగళవారం పరిశీలించారు. ఐ డీఎల్ చెరువు నుండి కూకట్ పల్లి బస్ డిపో వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా చేపట్టనున్న నాలా పరిశీలించారు. మూస పెట్ మెట్రో వద్ద వాటర్ స్టాగ్నేషన్ పాయింట్ ను చూసారు. వర్షకాలం లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కైతాల పూర్ రోడ్డు లో రోడ్డు వెడల్పు పనులను పరిశించారు.. అంబేద్కర్ నగర్ కోర్టు సముదాయంలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలనిబధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జలమండలి పైపు లైన్ ఉన్న పక్షంలో జలండలి ద్వారా ఈ పనులు చేయించాలని జోనల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. కైలాస వాసం గ్రేవ్ యార్డు నిర్వహణ పై ఆరా తీసారు. జంతు సంరక్షణ కేంద్రం,ఆపరేషన్ గదిని పరిశీలించారు. కుటుంబ నియాత్రణ శాస్త్ర చికిత్స చేసిన కుక్కల గుర్తింపు గా ఏ చర్యలు ఉన్నాయని వివరణ కోరారు. షాపూర్,లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. గాజుల రామారం జి హెచ్ ఎం సి స్పోర్ట్ కాంప్లెక్స్ , అర్బన్ ఫారెస్ట్ పార్క్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, యస్ ఈ చిన్న రెడ్డి తదితరులున్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసులో

## క్యాపిటల్ డైరెక్టర్ ధాత్రి మధు అరెస్టు

హైదరాబాద్: ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసులో ధాత్రి మధును పోలీసులు అరెస్టు చేశారు. 'క్యామ్సైన్ మీడియా' సంస్థకు మధు డైరెక్టర్గా ఉన్నాడు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడ్డారని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో హైదరాబాద్లోని అతడి కార్యాలయంలో మధును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విజయవాడకు తరలిస్తున్నారు.ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్లో 'క్యామ్సైన్ మీడియా' సంస్థ ప్రతినిధి పేరును ఏ2గా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా.. కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలు పొందిన సదరు సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్లో సీనియర్ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులును ఇప్పటికే ఏ1గా చేర్చిన విషయం తెలిసిందే.

## వాట్సప్ వీడియో కాల్ వైద్యం

## వికటించి.. గర్భంలోనే కవలల మృతి

ఇబ్రహీంపట్నం ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి వైద్యం చేయాలని నర్సుకు మరెక్కడో ఉన్న వైద్యురాలు వాట్సప్ వీడియో కాల్ ద్వారా సూచించడంతో వైద్యం వికటించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘటన జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్, కీర్తిలకు ఏడేళ్ల కిందట వివాహం జరిగినా.. సంతానం కలగక పోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్ అనూషారెడ్డి దగ్గర దంపతులు వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి నొప్పులు రావడంతో అదే ఆసుపత్రికి తీసుకువచ్చారు కుటుంబ సభ్యులు. ఈసమయంలో వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో.. డాక్టర్ వాట్సప్ వీడియో కాల్ ద్వారా చేసిన సూచనల మేరకు గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి నర్సు చికిత్స చేసింది. దీంతో వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి చెందారు. అనంతరం చికిత్సకు రూ.30 వేలు చెల్లించాలని బాధితులను ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మృతి చెందారు.. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు అంటూ ఆసుపత్రి వద్ద బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఇప్పటికే సంతానం కోసం రూ. 15 లక్షల వరకు ఖర్చు చేశామని.. కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్ చేసారు.

# అమరావతి బాధ్యత ఆర్కేకే



విజయవాడ , మే 6,వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.అమరావతివిషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అన్న దానిపై వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తాను వ్యతిరేకించిన అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి ఎదురైన పెద్ద దెబ్బ. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి సైతం సమ్మతించారు. తాను వ్యతిరేకించినా అమరావతి రాజధానిగా ఎంపిక ఆగదని అంచనాకు వచ్చారు. అమరావతిని వ్యతిరేకిస్తే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్ మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యే గా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి సేవలను వినియోగించుకున్నారు. అమరావతికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు రైతులు. కానీ అక్కడక్కడ కొంతమంది రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అటువంటి వారిని కూడా తీసుకొని ఆళ్ల రామకృష్ణారెడ్డి న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేయించేవారు. కోర్టు నుంచి వ్యతిరేక తీర్పులు వచ్చేవి. దీంతో దానిపై విస్తృతంగా ప్రచారం చేసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. సోషల్ మీడియా వేదికగా విషం ప్రయత్నం చేసేది. అప్పట్లో ఇది రాజకీయంగా బాగా వర్కవుట్ అయ్యింది. అందుకే మరోసారి అదే ఫార్ములాను అనుసరించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.మొన్నటి ఎన్నికల్లో మంగళగిరినుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. బీసీ ప్రయోగం చేస్తూ కాండ్రు కమల అనే మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. కానీ నారా లోకేష్ 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. కొద్ది రోజులకే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మంగళగిరి నియోజకవర్గంలో ప్రచారం చేశారు కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు. అయితే ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి కొత్త నిర్ణయం తీసుకున్నారు. తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయించుకున్న జగన్ ప్రకటనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల పై విమర్శలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపలేకుండా పార్లమెంట్లో చట్టం చేయనున్నారు. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. అందుకే అమరావతి నిర్మాణంలో అవినీతి, వైఫల్యాలను బయటకు తీసే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికిజగన్ అప్పగించినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించి.. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ఆళ్ల రామకృష్ణారెడ్డి అవసరం ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి ఏర్పడింది. అందుకే పిలిచి మరి బాధ్యతలు కట్టబెడుతున్నారు.

# 25 లక్షలకు బేరం కుదుర్చుకొని 2 లక్షలే ఇచ్చారు

## కత్తి పోటుకు ఓ రేటు...
## వీరయ్య చౌదరి హత్య కేసులో ట్విస్టులు

ఒంగోలు, మే 6, పకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో అనేక ట్విస్ట్ లు వెలుగు చూస్తున్నాయి. గత నెల 22వ తేదీన వీరయ్య చౌదరి హత్య జరిగినప్పటికీ ఇప్పటి వరకూ నిందితుల అరెస్ట్ అనేది అధికారికంగా జరగకపోవడంపై టీడీపీ నేతలు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్య మంత్రి, హోంమంత్రి వచ్చి ఆదే శాలు ఇచ్చినా ఈ నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తున్నారు. అయితే నింది తులు చాలా తెలివిగా వ్యవహ రించి ఏ మాత్రం ఆధారాలు లభించకుండా తప్పించుకు వెళ్లారని పోలీసు వర్గాలు చెబు తున్నాయి. కొందరు నిందితులు ఈ కేసులో వారంతట వారే పోలీసుల ఎదుట లొంగిపో యారని చెబుతున్నప్పటికీ ఇంకా అధికారికంగా పోలీసులు ప్రకటించలేదు. ఈ నెల 8వ తేదీన వీరయ్య చౌదరి పెద్ద కర్మ జరుగుతుందని, ఈ లోగానైనా అరెస్ట్ చేస్తారా? లేదా? అని సోషల్ మీడియాలో ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు హత్యకు సూత్ర ధారి ఎవరనేది తెలిసినా అతనని కూడా ఇంత వరకూ పట్టుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దర్యాప్తు కొలిక్కి వస్తుందని పోలీసులు చెబుతున్నా ఆధారాలు లేకండా హడావిడిగా కేసును ముగించామని చెబితే అది రేపు న్యాయస్థానాల్లో నిలబడదని పోలీసు అధికారులు చెబుతున్నారు. అందుకోసమే వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితులకు కఠిన శిక్షలు పడేలా తాము విచారించి, అందుకు అవసరమైన ఆధారాలను సేకరిస్తున్నామని చెబుతున్నారు. మరొక వైపు వీరయ్య చౌదరి లో నిందితుల కోసం గాలిస్తున్న పోలీసు బృందాలను కూడా ఎప్పటికప్పుడు మారుస్తూ విషయాలు బయటకు పొక్కకుండా పోలీసు ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటున్నారు. లేకుంటే నిందితులు జాగ్రత్త పడతారని భావిస్తున్నారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో కీలక సూత్రధారి వినోద్ కు సురేష్ ఇరవై ఐదు లక్షల రూపాయలు చెల్లించడాని, అయితే సుపారీ గ్యాంగ్ కు మాత్రం వినోద్ ఇప్పటి వరకూ రెండు లక్షలు మాత్రమే చెల్లించారని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మరో కీలకమైన నిందితుడు పరారీలో ఉన్నాడని, అతను దొరికితే కాని ఆధారాలతో పాటు వాంగ్మూలం కూడా లభించదనిచెబుతున్నారు. పోటు పోటుకు ఇంత మొత్తం చెల్లిస్తామని చెప్పడంతోనే వీరయ్య చౌదరిని దారుణంగా హత్య చేశారని తర్వాత సుపారీ గ్యాంగ్ కు రెండులక్షలతోనే సరిపెట్టారన్న వార్తలు వస్తున్నాయి. మరి పోలీసు అధికారులు అజ్ఞాతంలోకి వెళ్లిన నిందితులను బయటకు తీసుకు వచ్చి విచారణ చేస్తే తప్ప అసలు వాస్తవాలు బయటకు రావని అంటున్నారు.

# ప్రకాశం జిల్లాలో మరోమారు ప్రకంపనలు

## భయాందోళలకు గుర్రైన ప్రజలు

ఒంగోలు,మే6: ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భూప్రకంపలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. జిల్లాలోని పలుచోట్ల ఈ రోజు స్వల్పంగా భూమి కంపించింది.. పొదిలి, దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో సెకను పాటు– స్వల్పంగా భూమి కంపించినట్టు స్థానికులు చెబుతున్నారు. భూప్రకంపన సమయంలో పెద్ద శబ్దాలు వచ్చినట్టుగా తెలుస్తోంది.. పెద్ద శబ్దాలతో భూమి కంపించటంతో భయాందోళనకు గురైన ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. సోమవారం రోజు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించిన విషయం విదితమే.. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో సోమవారం భూమి కంపించింది.

# ఇక రియల్ పరుగులేనా



విజయవాడ, మే 6, ఆంధ్రుల రాజధాని అమరావతి పునః ప్రారంభ పనులు షురూ అయ్యాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారీ సభా వేదికపై నుంచి కీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ సహా రాష్ట్ర పరిధిలో రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన శంకుస్థాపన చేశారు. అంతేకాదు రాజధాని నిర్మాణానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. అమరావతి అంటే కేవలం ఒక నగరం మాత్రమే కాదని? ఒక శక్తి అంటూ వ్యాఖ్యానించారు.రాజధాని పనుల పునరుద్ధరణ పనుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి. గత ఐదేళ్లలో పూర్తిగా డీలాపడిపోయిన పరిస్థితి ఉండగా? ప్రస్తుతం పునర్ధరణ పనులు జరుగుతుండటంతో పెట్టుబడి పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు? డెవలపర్ల, ఇన్విస్టెర్లలో అత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు.అమరావతి నిర్మాణం పునఃప్రారంభంలో భాగంగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, జ్యుడీషియల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణంతో పాటు 5,200 కుటుంబాలకు ఇళ్ల భవనాలు సహా రూ.49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరం కల సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పనులు? ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారుకీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం పునరుద్ధరణకు మంచి అవకాశాలు ఉన్నాయని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా డెవలపర్లు, ఇన్వెస్టర్లలో సెంటిమెంట్లో సానుకూల మార్పును గమనించామని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమరావతి పనులు పట్టాలెక్కడంతో పాటు ప్రభుత్వం తరపున క్రియాశీలక భాగస్వామ్యం ఉండటంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ లో స్పష్టత, విశ్వాసం పుంజుకున్నాయని చెప్పారుఅమరావతిలో పెట్టుబడి పెట్టాలంటే అంతకుముందు ఇన్వెస్టర్లలో అనిశ్చితి నెలకొని ఉండేది. ఇన్వెస్టర్లకు తమ పెట్టుబడులు పెరుగుతాయన్న భరోసా ఉండాలి. గతంలో లేకుండేది. ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. పెట్టుబడిదారుల కార్యకలాపాలు పెరగడంతో వచ్చే ఆరు నెలల్లో భూముల ధరలు 15-20 శాతం పెరుగుతాయని ఆశించవచ్చు" అని శ్రీనివాసరావు తెలి పారు.హైదరాబాద్ కు చెందిన కు చెందిన హను రెడ్డి రియల్టర్ జీవీ జగదీష్ ప్రకారం?. "ఈ ప్రాంతంలో సగటు భూమి రేట్లు చదరపు గజానికి రూ .25,000 రూ .30,000 మధ్య ఉన్నాయి. నిర్మాణ ప్రాపర్టీ ధరలు చదరపు ధరలు మారుతుంటాయి. శివార్లలోని వ్యవసాయ ప్లాట్ల ధర ఎకరానికి రూ.2-3 కోట్లుగా ఉంది. కీలకమైన గ్రోత్ కారిడార్ అయిన అమరావతి-గుంటూరు బెల్ట్ లో ప్రధాన భూమి ధర ఎకరాకు రూ.5-10 కోట్ల వరకు ఉంది" " పెట్టుబడుల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అమరావతి కోసం ప్రభుత్వ సిద్ధం చేసిన రోడ్ మ్యాప్ ను స్థిరంగా అమలు చేస్తే పెట్టుబడి దారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.2014 లో రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని నిర్ణయించబడింది. యూకేకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఫోస్టర్ అండ్ పార్టనర్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. విజయవాడ-గుంటూరు మధ్య 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సమగ్ర అభివృద్ధిని ప్రతిపాదించింది.

# మళ్లీ సిద్ధార్థ సంస్థలకే దేవాదాయ భూములు

విజయవాడ,మే 6,ఏపీలోలీజులమాటునఅన్యాక్రాంతమవుతున్న దేవుడి ఆస్తుల్ని వాటి అనుభవదారులకే కట్టబెట్టేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు అన్యాక్రాంతమ వుతున్నా ఆ శాఖ వాటిని కాపాడే ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీజుల్ని పొడిగిస్తే అవి ఎప్పటికీ దేవుళ్లకు దక్కవని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదుఇటీవల విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థలకు దేవాదాయ శాఖ భూమి లీజును పొడిగించే అంశం వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూముల్ని నామమాత్రపు ధరతో 50ఏళ్ళ పాటు లీజుకు ఇచ్చే ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు.వ్యాప్తంగా దేవాదాయ శాఖకు ఉన్న భూములపై సమగ్రంగా సర్వే జరిపించడంతో పాటు కొత్త లీజుల్ని పొడిగించడానికి సర్వే చేపట్టాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చెందిన విలువైన భూముల్ని లీజుకు ఇవ్వడానికి ఏకంగా నిబంధనల్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయపరమైన అభ్యంతరాలు తోసిపుచ్చి జారీ చేసిన జీవో చర్చనీయాంశంగా మారింది.ఏపీలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న వేల ఎకరాల భూముల్లో విలువైన భూములన్నీ రాజకీయ నేతల సిఫార్సులతో కూడిన లీజుల్లోనే ఉన్నాయి. వీటిపై నామ మాత్రపు ఆదాయం మాత్రమే సమకూరుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 139 వివాదాస్పదం అవుతోంది. దేవాదాయ శాఖలో ప్రస్తుతం పూర్తి స్థాయి కమిషనర్ లేరు. ఐఏఎస్ అధికారులు విధులు నిర్వర్తించాల్సిన శాఖలో దుర్గగుడి ఈవోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ క్రమంలో ఏప్రిల్ 17న దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ హోదాలో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ సంస్థల స్థిరాస్తుల లైసెన్స్ నిబంధనలు 2003లో మార్పుల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏపీలో ఛారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలకు భూముల్ని కేటాయించే విషయంలో నిబంధనల్ని సడలించాలని ఆ లేఖల పేర్కొన్నారు. ఇంఛార్జి కమిషనర్ లేఖపై ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోని వ్యవసాయేతర భూముల లీజుల నిబంధనల్ని సడలిస్తూ జీవో జారీ చేశారు. దేవాదాయ భూముల లీజుల్లో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసేలా సబ్ క్లాజ్‌లను చేర్చారు.దీని ప్రకారం ఏపీ ఛారిటబుల్ అండ్ హిందూ మత సంస్థల చట్టం 1987 సెక్షన్ 2(5) ప్రకారం గుర్తించిన ప్రముఖ సంస్థలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, లాభాపేక్షరహితంగా సేవా కార్యక్రమాలను 20ఏళ్లకు పైబడి నిర్వహిస్తుంటే వారికి లీజుల్ని పొడిగించడం, బహిరంగ వేలం లేకుండానే భూముల్ని కేటాయించడం, నామమాత్రపు ధరకు భూముల్ని కేటాయిస్తారు. అయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను సజావుగా కొనసాగించేందుకు ఈ నిబంధనలు చేరుస్తున్నట్టు జీవో దేవాదాయ శాఖ పేర్కొంది.దేవాదాయ శాఖ జారీ చేసిన జీవో నంబర్139 కొన్ని సంస్థలకు లబ్ది చేకూర్చడానికేనని అనుమానాలు ఉన్నాయి. విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థ యాభై ఏళ్లుగా దుర్గగుడి భూముల్ని లీజుకు తీసుకుంది. మరో యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దేవాదాయ శాఖ లీగల్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది.వందేళ్లకు పైబడిలీజులో ఉంటే అయా సంస్థలకే యాజమాన్య హక్కులు లభిస్తాయని, దేవాదాయ శాఖ నష్టపోతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. లీజు ముగియడంతో వాటిని 7ఏళ్ల లోపు గడువుతోనే కొత్త లీజులు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. పాత లీజుల్ని రద్దు చేయకుండా కొనసాగించుకుంటూ వెళ్లడం భూములపై ప్రభుత్వమే యాజమాన్య హక్కుల్ని వదులుకున్నట్టు అవుతుందని హెచ్చరించారు.ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ మధ్య లేఖలు నడిచినట్టు తెలుస్తోంది. అనూహ్యంగా కమిషనర్ నిబంధనల్లో సవరణలు చేయాలని కోరిన పదిహేను రోజుల్లోనే జీవో వెలువడటం వెనుక ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది.

# హడావిడి పనులే కారణం

## నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిటీ

విశాఖపట్టణం, మే 6, సింహాచలం అప్పన చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. గత వారం సింహాచలం వరాహ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తులపై గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇరిగేషన్ ఇంజనీర్ చీఫ్ వెంకటేశ్వరరావు, ఐజీ ఆకే రవికృష్ణలతో కూడిన కమిటీ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.సింహాచలం దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్రిసభ్య కమిటీ ఛైర్మన్ , పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ నివేదికను సమర్పించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు సింహాచలంలో భారీ వర్షానికి గోడ కూలిన దుర్ఘటనలో 7గురు భక్తుల మృతి చెందారు. చందనోత్సవానికి ముందు మాస్టర్ ప్లాన్‌లో లేని గోడను ఆలయ అధికారులు నిర్మించారు.కొండ ప్రాంతంలో ఎలాంటి పైల్ ఫౌండేషన్ లేకుండా రెండు అడుగుల వెడల్పుతో 70 అడుగుల పొడవున గోడను నిర్మించారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది.గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్టు నివేదికలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ లో భాగంగా గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని, దీనిపై ఎలాంటి డిజైన్లు లేవని వివరించారు. గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు, కనీసం పునాది కూడా లేకుండా నిర్మించేశారని ప్రాథమిక నివేదికలో కమిషన్‌లో వివరించింది.గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని కమిషన్ పేర్కొంది. విశాఖ సీపీ సహా వివిధ శాఖలకు చెందిన సాక్షుల నుంచి స్టేట్మెంట్లు నమోదు చేసిన త్రిసభ్య కమిటీ ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ రావులు ప్రమాదానికి బాధ్యులని వీరందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.


మృతదేహాలపై బంగారం మాయం : విశాఖపట్నంలో సింహాచలం అప్పన్న దేవస్థానంలో చందనోత్సవం రోజు (ఏప్రిల్ 30న) గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి మృతదేహాలపై బంగారం కనిపించడం లేదనే ఆరోపణలు వచ్చాయి. వారి ఒంటిపై ఉండాల్సిన బంగారం కనిపించకుండా పోయిందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో విశాఖపట్నం పోలీసులు స్పందించారు. సింహాచలం చందనోత్సవం లో గోడ కూలి మృతి చెందిన మృతదేహాల పై ఉన్న బంగారం పోయింది అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. చనిపోయిన వారి ఆభరణాలు తమ బంధువులు స్వయంగా అప్పగించినట్లు తెలిపారు. తప్పుడు కథనాలు, సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను సిమెంట్ రాళ్ల కింద నుంచి వెలికి తీసిన తర్వాత సింహాచలం ఘటన జరిగిన చోటి నుంచి అంబులెన్సుల్లో విశాఖపట్నంలోని ఐఉఊకు తరలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల కల్లా బంధువులకు అప్పగించారు. అయితే సింహాచలం ప్రమాదంలో చనిపోయిన పిళ్లా ఉమామహేశ్వరరావు కుటుంబానికి చెందిన బంగారం మాయమైందని ప్రచారం జరిగింది. భారీగా బంగారం కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. దీంతో పోలీసులు స్పందించారు.. బంగారం అంశంపై క్లారిటీ ఇచ్చారు.




# ఓర్నాయనో పచ్చిఉల్లిపాయలు తింటే ఎన్ని లాభాలో, అందుకేనా అప్పట్లో పెరుగన్నం, చపాతీలతో ఎక్కువగా తినేవారా



పచ్చి ఉల్లిపాయల్ని చాలామంది తింటారు. ఎండాకాలం వచ్చిందంటే వీటి వాడకం మరింత పెరిగిపోతుంది. పెరుగన్నంలో, కూరల్లో, సలాడ్స్‌లా ఇలా ఎన్నో రకాలుగా తీసుకుంటారు. వీటిని తీసుకోవడం వల్ల బాడీలో చల్లదనం పెరుగుతుందని వీటిని ఎక్కువగా తింటారు. ఎండలు ఎక్కువగా ఉండే ఈ నెలల్లో చల్లగా ఉండి, బాడీలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ మెంటెయిన్ చేయడానికి ఉల్లిపాయలు బాగా హెల్ప్ చేస్తాయి. వీటిని తింటే ఏయే లాభాలో తెలుసుకోండి.పచ్చి ఉల్లిపాయల్లోని గుణాలు పచ్చి ఉల్లిపాయల్లో నీటిశాతం ఉంటుంది. దీని వల్ల బాడీ హైడ్రేట్‌గా, చల్లగా ఉంటుంది. ఇందులో ఎక్కువగా నీటిశాతం ఉంటుంది. దీంతో మనం తీసుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉంటాం. వీటితోపాటు ఇందులో ఎసెన్షియల్ ఎలక్ట్రోలైట్స్ అయిన పొటాషియం ఉంటుంది. ఇది బాడీలో ఫ్లూయిడ్‌ని రెగ్యులేట్ చేస్తుంది. మీరు మీ డైట్‌లో ఉల్లిపాయల్ని యాడ్ చేస్తే హైడ్రేషన్ అందుతుంది. దీని వల్ల చెమట వల్ల తగ్గిన ఎలక్ట్రోలైట్స్ కూడా బ్యాలెన్స్ అవుతాయి. బరువు తగ్గడం సాధారణంగా ఉల్లిపాయల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది.




కాబట్టి వీటిని చాలాసేపటి వరకూ కడుపు నిండుగానే ఉంటుంది. దీంతో ఎక్కువగా తినం. ఆకలిగా ఉండదు. ఈ కారణంగా త్వరగా బరువు తగ్గుతారు. అంతేకాకుండా, వీటిని తినడం వల్ల జుట్టు, చర్మానికి కూడా మంచిదని చెబుతున్నారు నిపుణులు, వేడి పెరగడం వల్ల వచ్చే మొటిమలు, మచ్చలు సమస్యలు రావు. జుట్టు రాలడం కూడా తగ్గుతుంది.కూలింగ్ గుణాలుఉల్లిపాయల్లో బాడీని చల్లబరిచే గుణాలు ఉన్నాయి. ఇవి బాడీ టెంపరేచర్‌ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మనం పచ్చి ఉల్లిపాయల్ని లేదా కొద్దిగా కుక్ చేసి తిన్నప్పుడు అవి సల్ఫర్, క్వెర్సెటిన్ వంటి కాంపౌండ్స్‌ని రిలీజ్ చేస్తాయి. ఇవి బాడీలో వేడిని తగ్గిస్తాయి. దీనికోసం ఉల్లిపాయల్ని సలాడ్స్, శాండ్‌విచెస్, చల్లని సూప్స్‌లో



వేసుకుని తీసుకోవచ్చు. దీని వల్ల సమ్మర్ హీట్ కూడా తగ్గుతుంది.జీర్ణ సమస్యలుసాధారణంగా ఎండాకాలంలో ఎక్కువగా జీర్ణ సమస్యలు వస్తుంటాయి. అరగకపోవడం, ఆకలి తగ్గడం వంటివి. అయితే, అలాంటి వాటికి ఉల్లిపాయలు చెక్ పెడతాయి. ఇందులోని డైటరీ ఫైబర్, ప్రిబయోటిక్స్, డైజెస్టివ్ ఎంజైమ్స్ అన్నీ కూడా జీర్ణ వ్యవస్థని కాపాడి హెల్దీగా ఉంచుతాయి. ఫైబర్ రిచ్ ఫుడ్స్ అయిన ఉల్లిపాయలు తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం, గట్ హెల్త్ సరిగా ఉంటుంది. దీని వల్ల ఎండాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్స్ తగ్గుతాయి.యాంటీ ఆక్సిడెంట్స్ బాడీలో హీట్ పెరిగితే ఆటోమేటిగ్గా ఆక్సిడేటివ్ స్ట్రెస్ పెరుగుతుంది. దీని వల్ల సెల్యూలార్ డ్యామేజ్, ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. అయితే, ఉల్లిపాయల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ కాంపౌండ్స్, విటమిన్స్ అన్నీ కూడా ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా మనం ఉల్లిపాయల్ని తింటే సమ్మర్ హీట్ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు. సన్ స్ట్రోక్ ప్రభావం తగ్గుతుంది.అయితే, మరీ ఎక్కువగా తినకూడదని గుర్తుపెట్టుకోవడం మంచిది. మోతాదు పరిమాణంలోనే ఉల్లిపాయల్ని తినాలి.

# కూలర్ నుంచి నీచు కంపు ఎందుకు వస్తుందో తెలుసా? కొన్ని సింపుల్ చిట్కాలతో దుర్వాసనను వదిలించుకోవచ్చు



కూలర్లు వాడటం ఓకే కానీ, దానిని సరిగ్గా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం. కూలర్లు వాడేటప్పుడు చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య ఒకటి ఉంది. అదే నీటి నుంచి వచ్చే నీచు వాసన లేదా చేపల కంపు.కూలర్ నుంచి నీచు కంపు ఎందుకు వస్తుందో తెలుసా? కొన్ని సింపుల్ చిట్కాలతో దుర్వాసనను వదిలించుకోవచ్చువేసవికాలం పీక్ స్టేజికి చేరుకుంది. ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దీంతో, ఎండల వేడి నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు అనేక పద్ధతులు ఫాలో అవుతున్నారు. చాలా మంది ఇళ్లల్లో ఏసీలు, ఎయిర్ కూలర్లు వాడుతున్నారు. అయితే, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఎయిర్ కూలర్లు వాడతారు. ఎందుకంటే ఏసీలు వాడకం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుంది. దీంతో చాలా మంది కూలర్లకే ఎక్కువ ఓటు వేస్తారు.కూలర్లు వాడటం ఓకే కానీ, దానిని సరిగ్గా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం. కూలర్లు వాడేటప్పుడు చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య ఒకటి ఉంది. అదే నీటి నుంచి వచ్చే నీచు వాసన లేదా చేపల కంపు. ఈ వాసనను తట్టుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. చల్లటి గాలి నుంచి ఈ వాసన ఎందుకు వస్తుంది, ఎలా దీనికి చెక్ పెట్టాలో తెలుసుకుందాం.నీచు కంపు ఎందుకు వస్తుంది?× కూలర్‌ని సరిగ్గా క్లీన్ చేయకపోవడం× కూలర్‌లో మురికి నీరు పేరుకుపోవడం× కూలర్ ప్యాడ్లలో మురికి పేరుకుపోవడం× నీరు ఎక్కువ సేపు ఉండటం వల్ల ఫంగస్ పేరుకుపోతుంది. ఈ ఫంగస్ వల్ల కూడా దుర్వాసన వస్తుంది. పైన చెప్పిన కారణాల వల్ల కూలర్ల నుంచి నీచు కంపు ఎక్కువగా వస్తుంది. ఈ వాసనను ఎలా తొలగించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.కూలర్‌ని క్లీన్ చేయడంచాలా మంది కూలర్‌ని క్లీన్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్లే నీచు కంపు వస్తుంది. అందుకే కూలర్‌ని క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. చాలా సార్లు కూలర్ ట్యాంక్, కూలింగ్ ప్యాడ్లలో పేరుకుపోయిన మురికి కూడా దుర్వాసనను కలిగించడం ప్రారంభిస్తుంది. ఈ దుర్వాసనను తొలగించడానికి, ప్రతి 10-15 రోజులకు కూలర్‌లోని వాటర్‌ని ఖాళీ చేసి ట్యాంక్‌ని శుభ్రం చేయండి. అంతేకాకుండా కూలింగ్ ప్యాడ్లను కూడా క్లీన్ చేయండి.వెనిగర్ వాడకంవెనిగర్ దుర్వాసనతో పాటు, బ్యాక్టీరియాను చంపే సాధనంగా పనిచేస్తుంది. కూలర్ నుంచి వచ్చే దుర్వాసనను తొలగించడానికి వెనిగర్ బెస్ట్ ఆప్షన్. ఇందుకోసం కూలర్ ట్యాంక్‌లో 1 కప్పు వెనిగర్ వేసి 30 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది కాకుండా నీరు, వెనిగర్ సమాన మొత్తంలో తీసుకొని కూలర్ లోపలి భాగాన్ని శుభ్రం చేయండి.బేకింగ్ సోడా బేకింగ్ సోడా వాసనను గ్రహించడంలో సాయపడుతుంది. కూలర్ నుంచి వచ్చే వాసనను తొలగించడానికి బేకింగ్ సోడాను ఉపయోగించండి. ఇందుకోసం కూలర్ ట్యాంక్‌లో 2-3 చెంచాల బేకింగ్ సోడా కలిపి కొన్ని గంటలు అలాగే ఉంచండి. ఆ తరువాత, ట్యాంక్‌ని బాగా క్లీన్ చేసుకోండి.నిమ్మకాయ లేదా ఏదైనా సుగంధ ద్రవ్యాల నూనెకూలర్ నుంచి వాసనను తొలగించడానికి నిమ్మకాయ లేదా సుగంధ నూనెను ఉపయోగించవచ్చు. లవంగాల నూనె, పుదీనా నూనె, లావెండర్ నూనె ఇలా ఏదైనా ఒక ఆయిల్ వాడుకోవచ్చు. నిమ్మకాయతో పాటు ఈ నూనెలు దుర్వాసనను తొలగించడంలో సాయపడతాయి. ఈ రెమెడీ కోసం చల్లటి నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసం లేదా ఈ రెమెడీని ప్రయత్నించడానికి, చల్లటి నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసం లేదా లావెండర్ నూనె జోడించండి. ఇలా చేయడం వల్ల నీచు కంపు పోతుంది.నీటిని రెగ్యులర్‌గా మార్చండి చాలా మంది కూలర్‌ని వాడేటప్పుడు చేసే పొరపాటు ఇదే. కూలర్‌లో నిల్వ చేసిన పాత నీరును మార్చకుండానే కొత్త నీరు పోస్తుంటారు. దీంతో నిలిచిన నీరు బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. బ్యాక్టీరియా, ఫంగస్ పెరగడం వల్ల ఆ నీటి నుంచి నీచు కంపు కొడుతుంది. అందుకే నీటిలో బ్యాక్టీరియా పెరగకుండా ఉండాలంటే ప్రతి రెండు-మూడు రోజులకు ఒక సారి కూలర్‌లోని నీటిని మార్చండి.

# చెరుకు లేకుండానే ఇంట్లో చెరుకు రసం తయారు చేసుకోవచ్చు, రెసిపీ ఎంత సింపులో చూడండి



ఇంట్లో కూడా చెరకు రసం తయారు చేసుకోవచ్చు. అది కూడా చెరకు లేకుండానే. వినడానికి కాస్త వెరైటీగా అనిపించినా నిజంగానే ఇంట్లోనే చెరకు రసం చేయొచ్చు. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఈ రెసిపీ వివరించారు. నాలుగే నాలుగు పదార్థాలతో చాలా సులభంగా ఈ జ్యూస్ చేసుకోవచ్చు. దీని తయారీ విధానం ఓ సారి తెలుసుకుందాం.చెరుకు లేకుండానే ఇంట్లో చెరుకు రసం తయారు చేసుకోవచ్చు, రెసిపీ ఎంత సింపులో చూడండిఈ ఎండల వేడికి బయటకు వెళ్లామంటే శరీరంలో ఉన్న నీరంతా ఆవిరైపోతూనే ఉంటుంది. ఎన్ని నీళ్లు తాగినా సరిపోవు. బాడీని ఎప్పటికప్పుడు హైడ్రేటెడ్ గా ఉంచాల్సిందే. అలాంటప్పుడే కొబ్బరి నీళ్లు, చెరకు రసం తాగుతుంటారు చాలా మంది. వీటిలో చెరకు రసం కాస్త స్పెషల్. మనకి కావాల్సినట్టుగా చేసుకుని తాగేయొచ్చు. కొంత మంది అందులో అల్లం, నిమ్మకాయ, సబ్జా గింజలు కలుపుకుని తాగుతారు. చెరకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరాన్ని చాలా త్వరగా చల్లబరుస్తాయి. వీటిలో ఉండే పోషకాలు చాలా త్వరగా శక్తినిస్తాయి. అయితే.. ఇంట్లో కూడా చెరకు రసం తయారు చేసుకోవచ్చు. అది కూడా చెరకు లేకుండానే. వినడానికి కాస్త వెరైటీగా అనిపించినా నిజంగానే ఇంట్లోనే చెరకు రసం చేయొచ్చు. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఈ రెసిపీ వివరించారు. నాలుగే నాలుగు పదార్థాలతో చాలా సులభంగా ఈ జ్యూస్ చేసుకోవచ్చు. దీని తయారీ విధానం ఓ సారి తెలుసుకుందాం.కావాల్సిన పదార్థాలుచెరకు లేకుండానే చెరకు రసం తయారు చేసుకోవడం చాలా సింపుల్. మన ఇంట్లో ఉండే నాలుగు పదార్థాలతోనే ఇది తయారవుతుంది. ఇందుకోసం కావాల్సినవి బెల్లం, నిమ్మకాయ, పుదీన, అల్లం. ముందుగా బెల్లంని ముక్కలుగా చేసుకోవాలి. ఆ తరవాత అల్లం చిన్న చిన్న ముక్కలుగా తరగాలి. పుదీన కొన్ని ఆకులు, నిమ్మకాయ ఓ చెక్క తీసుకోవాలి. అయితే..పుదీన మాత్రం కచ్చితంగా తాజాగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే రుచిలో



తేడా వచ్చేస్తుంది. అంతే కాకుండా నిమ్మకాయ కూడా మరీ అతిగా వాడాల్సిన పని లేదు. కేవలం ఓ చెక్కలోని రసంతోనే జ్యూస్ టేస్టీగా ఉంటుంది.ఎలా తయారు చేసుకోవాలిబెల్లం ముక్కలు, అల్లం ముక్కలు, పుదీన ఆకులు అన్నీ కలిపి మిక్సీ జార్ లో వేయాలి. వీటిని బాగా మిక్సీ పట్టాలి. ఆ తరవాత అందులో నిమ్మరసం పిండాలి. మరోసారి మిక్సీ పట్టాలి. ఇది కాస్తంత పేస్ట్ లా తయారవుతుంది. అయితే ఈ జ్యూస్ ని బాగా చల్లగా తాగాలనుకుంటే ఐస్ క్యూబ్ లు వేసి మిక్సీ పట్టాలి. లేదంటే కుండలో నీళ్లు పోసినా సరిపోతుంది. మరీ ఎక్కువగా ఐస్ వాడడం కూడా మంచిది కాదు. ఈ మిశ్రమంలో చల్లని నీళ్లు పోసి బాగా మిక్సీ పట్టాలి. ఇంకాస్త రుచి కావాలనుకుంటే ఉప్పు వేయాలి. నిజానికి ఉప్పులో సోడియం ఉంటుంది. ఎక్కువ సేపు ఇది శరీరంలో నీళ్లను పట్టి ఉంచుతుంది. బెల్లం, పుదీనలోని పోషకాలు శరీరానికి అందేలా చూస్తుంది. తగినంత ఉప్పు వేసుకుని మిక్సీ పడితే సరిపోతుంది.ఎప్పుడు తాగితే మంచిదిసాధారణంగా అయితే చెరకు రసాన్ని ఉదయమే తాగితే చాలా మంచిది. జీర్ణ శక్తిని పెంచడంతో పాటు బాడీని రోజంతా హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. మలబద్ధకం, అజీర్తి, కడుపు ఉబ్బరం లాంటి సమస్యలున్న వాళ్లకు ఇది చాలా మంది ఔషధం. అయితే..ఇప్పుడు తయారు చేసుకున్న జ్యూస్ చెరకు లేకపోయినా బెల్లం ఉంది. బెల్లంలో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. అంతే కాదు. ఇది కడుపులో ఉండే డైజెస్టివ్ ఎంజైమ్స్ ని విడుదల చేస్తుంది. తద్వారా జీర్ణ శక్తిని మెరుగు పరుస్తుంది. జలుబు, దగ్గు లాంటి సమస్యలు రాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులను తగ్గిస్తాయి. ఆస్తమాని తగ్గించడంలోనూ బెల్లం మంచి మెడిసిన్ గా పని చేస్తుంది.పుదీనా ఉపయోగాలుపుదీనాతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. గ్యాస్, కడుపులో వికారం లాంటి వాటిని ఇది తగ్గిస్తుంది. అంతే కాకుండా నోటి దుర్వాసనను పోగొడుతుంది. దగ్గు, గొంతులో మంట లాంటి సమస్యలకు పుదీనా చాలా బాగా పని చేస్తుంది. శ్వాసకోశ నాళాలను క్లియర్ చేసి సులువుగా ఊపిరి తీసుకునేలా తోడ్పడుతుంది. అందుకే చాలా మంది పుదీనాతో టీ కూడా తయారు చేసుకుని తాగుతారు. పైగా రుచిగా ఉంటుంది కాబట్టి పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. ఇప్పుడు చెప్పిన ఈ చెరకు రసంలో పుదీనా ఆకులు ఓ నాలుగు ఎక్కువ వేసుకున్నా పరవాలేదు. మింట్ టేస్ట్ నాలుకకు తగిలితే ఒక్కసారిగా యాక్టివ్ అయిపోతారు.చెరకుతో ఎన్ని లాభాలో?చెరకులో విటమిన్స్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి ముఖ్యంగా చర్మంపై ఉన్న డెడ్ సెల్స్ ని యాక్టివ్ చేస్తాయి. చర్మం మెరిసేలా చూస్తాయి. వేసవిలో రెగ్యులర్ గా చెరకు రసం తాగితే యాక్నీ, నల్లటి వలయాలు లాంటి సమస్యలు తగ్గుతాయి. పైగా ఆక్సిడేటివ్ స్ట్రెస్ ని తగ్గించి ముఖంపై ముడతలు పడకుండా చూస్తాయి. అయితే డయాబెటిక్ పేషెంట్స్ మాత్రం చెరకు రసానికి దూరంగా ఉండడమే మంచిది. ఇది తాగిన వెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదముంటుంది.




# ఇంట్లో నిమ్మ చెట్టు త్వరగా పెరిగి కాయలు కాయాలంటే కొన్ని ఫాలో అవ్వండి, పెద్ద కష్టమేం కాదు



నిమ్మకాయలు.. సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి సీజన్‌లోనూ పనికొచ్చే కాయలే నిమ్మకాయలు. వీటి రసాన్ని ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కలిపి తాగడం దగ్గర్నుంచీ ఎన్నో లాభాలుంటాయి.నిమ్మకాయలు ప్రతి రోజూ మనం ఏదో రకంగా వాడుతూనే ఉంటాం. ఉదయాన్నే నీటిలో కలిపి తాగడం దగ్గర్నుంచీ, లెమన్ రైస్, రసం చేయడం వంటివే కాకుండా అందుకోసం ఫేస్‌ప్యాక్స్, హెయిర్ ప్యాక్స్‌లో కూడా కలపడం.. ఇలా చాలరకాలుగా వాడతాం. ఇక ఎండాకాలంలో అయితే, వీటి వాడకం మరింత పెరిగిపోతుంది. బయటికెళ్లొచ్చాక చల్లని నీటిలో కాస్తా నిమ్మరసం, పంచదార, ఉప్పు వేసి తాగితే పోయిన ఎనర్జీ అంతా గుటకగుటకతో మళ్లీ మన బాడీలోకి వచ్చి చేరినట్లుగా అనిపిస్తుంది. అందుకే, ఎండాకాలంలో నిమ్మకాయలకి గిరాకీ ఎక్కువ. దీంతో బయట ఎక్కువగా దొరకవు. అయితే, వీటిని ఇంట్లోనే త్వరగా ఎలా పెంచాలో తెలుసుకుని మన ఇంట్లోనే పెంచుకుంటే బయట అవసరం లేదు కదా.నీరు అదే విధంగా, నిమ్మచెట్లకి నీరు అనేది చాలా ముఖ్యం. ముఖ్యంగా అది నాటిన కొన్ని రోజుల వరకూ రెగ్యులర్‌గా నీరు పోయండి. ఎండాకాలంలో దీని అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది. అలా అని నీరు నిలిచే చోట చెట్టును నాటడం, ఎక్కువగా నీరు పోయడం కూడా మంచిది కాదు.ఎండ అన్నీ మొక్కల్లా కాకుండా నిమ్మచెట్లకి ఎండ పుష్కలంగా తగలాలి. కనీసంలో కనీసం 8 గంటలైనా ఎండతగిలేలా చూడండి. నీడలేకుండా చూసుకోండి. దీని వల్ల పెరుగుదల ఆగిపోకుండా ఉంటుంది. పండ్లు కూడా చక్కగా కాస్తాయి. నిమ్మ చెట్లు వేడి ప్రదేశంలోనే పెరుగుతాయి. వాటి వేళ్లు పెరిగేందుకు 70 లేదా 80 డిగ్రీల వేడి అవసరం.ఎరువులు మొక్కలు చిన్నగా ఉన్నప్పుడే అవసరమైన ఎరువులు వేయాలి. మూడు నెలలకోసారి సేంద్రియ ఎరువు వాడాలి. ఇంట్లోనే కంపోస్ట్ తయారుచేసి వాడొచ్చు. దీని వల్ల మొక్క



ఎదుగుదలకి కావాల్సిన పోషకాలు అంది చక్కగా మొక్క పొడుగ్గా పెరుగుతుంది. తెగుళ్లు, వ్యాధుల రాకుండా చర్యలు తీసుకోవాలి. సహజ సిద్ధమైనవే వాడే ప్రయత్నం చేయండి. వేపనూనె, పురుగు మందు సబ్బు వాడండి.నాటడంముందుగా ఈ నిమ్మ మొక్కని ఇసుక కలిసిన మట్టినేలలో నాటాలి. చుట్టూ కొద్ది దూరం వరకూ ఏ చెట్టు లేకుండా విశాలంగా ఉండే ప్లేస్‌లోనే ఉంచాలి. ఒకవేళ అదే కుండీల్లో పెంచాలనుకుంటే మట్టిలో కాస్తా కంపోస్ట్ కలపాలి.




# సమంత వెకేషన్ వెనుక సీక్రెట్ ఇదా!




సమంత కొంత కాలంగా విదేశీ వెకేషన్లకు వెళ్తోన్న సంగతి తెలిసిందే. 'ఖుషీ' రిలీజ్ తర్వాత కొన్ని నెలలు పాటు, అమెరికాలోనే ఉండిపోయింది. అంతకు ముందు ఇండియాలో ఆధ్యాత్మిక బాట పట్టింది. సమం తలో ఈ మార్పు కెరీర్ మధ్య దశలో వచ్చిందే. తొలుత ఎలాంటి వెకేషన్లకు వెళ్లేది కాదు. నిరంతరం షూ టింగ్ లతోనే బిజీగా గడిపేది. చెన్నై టూ హైదరాబాద్ తిరిగేది. మరి ఈ మార్పు వెనుక కారణాలు ఏవైనా ఉన్నాయా? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. ం వెకేషన్ల వల్ల ఓర్పు , సహనం అలవాటవుతుందని బలంగా నమ్ముతుందిట. యాత్రలతో వ్యక్తిగతంగా మనసు రీచార్జ్ చేయడంతో పాటు ఇంకా స్ట్రాంగ్ గా మారుతాం. అందుకే బాలీ, స్విట్జర్లాండ్,న్యూయార్క్, ఆస్ట్రియా లాంటి గొప్ప ప్రదేశాలను చూడగలిగానంది.' ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, వైల్డ్ లైఫ్ చూడటం ఇష్టమే. చూడాలనుకున్న ప్రాంతాలకు సంబంధించి వివరాలను ముందే లిస్ట్ రూపంలో రాసి పెట్టుకుంటా. ఆ ప్రకారం తీరిక దొరికినప్పుడల్లా ఒక్కో ప్రాంతానికి వెళ్లి వస్తుంటా. అలా వెళ్లడం వల్ల మన గురించి మనం తెలుసుకుంటాం. ఎక్కడికి వెళ్లినా ఫిట్ నెస్ మాత్రం నిర్లక్ష్యం చేయను' అని తెలిపింది. ఇక సామ్ కెరీర్ సంగతి చూస్తే ఏడాదిన్నర కాలంగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. 'ఖుషీ' తర్వాత వెండి తెరపై కనిపించింది లేదు. ప్రస్తుతం 'మా ఇంటి బంగారం'లో నటిస్తోంది. అలాగే 'శుభమ్' లో కామియో రోల్ పోషిస్తుంది. ఈ చిత్రానికి తానే నిర్మిస్తుంది. బాలీవుడ్ లో 'రక్త బ్రహ్మాండ్' వెబ్ సిరీస్ లో నటిస్తోంది. సీటాడెల్ సీజన్ 2ని మేకర్స్ అర్ధంతరంగా రద్దు చేసిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన తొలి సీజన్ ఆశించిన ఫలితాలు సాధించని సంగతి తెలిసిందే.

# వార్2 కోసం మరోసారి ముంబైకి తారక్?



దేవర సినిమాతో సాలిడ్ హిట్ ను అందుకున్న మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ఆ తర్వాత వార్2 సినిమా కోసం చాలానే టైమ్ కేటాయించిన విషయం తెలిసిందే. వార్2 సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ తో కలిసి నటించాడనే సంగతి తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఎన్టీఆర్ నటిస్తున్న మొదటి బాలీవుడ్ సినిమా కావడంతో పాటూ హృతిక్ రోషన్ తో కలిసి చేయబోయే సీన్స్ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించి ఏ వార్త వచ్చినా క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆల్రెడీ షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను జరుపుకుంటోంది వార్2. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ఇప్పుడు ఓ వార్త బాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. వార్2 కోసం ఎన్టీఆర్ నెక్స్ట్ వీక్ నుంచి డబ్బింగ్ చెప్పనున్నాడని తెలుస్తోంది. వార్2 పాన్ ఇండియా లెవల్లో రిలీజవుతున్న నేపథ్యంలో అన్ని భాషల్లో ఎన్టీఆరే డబ్బింగ్ చెప్పబోతున్నాడని అంటున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ స్పెషల్ గా ఎన్టీఆర్- హృతిక్ ఫ్యాన్స్ కోసమే కొన్ని సీన్స్ ను తీశారని కూడా సమాచారం. వార్2 లో హృతిక్ క్యారెక్టర్ కు సమానంగా ఎన్టీఆర్ పాత్రను కూడా అయాన్ డిజైన్ చేశాడని ఎప్పట్నుంచో టాక్ వినిపిస్తోంది. ఈ యాక్షన్ ఫిల్మ్ ను ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మించాడు. ఇక ఎన్టీఆర్ విషయానికొస్తే ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ యాక్షన్ ఫిల్మ్ చేస్తున్నాడు. గత నెలలోనే ఈ సినిమా షూటింగ్ లో ఎన్టీఆర్ జాయిన్ అయ్యాడు.

# బుజ్జి కన్నా అంటూ బుట్టలో వేస్తున్నారా?'



'లవ్ టుడే'తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. తాజాగా అమ్మడు 'సింగిల్' అనే సినిమాతో తెలుగులోనూ లాంచ్ అవుతుంది. ఇందులో శ్రీవిష్ణుకు జోడీగా నటించింది. తొలి సినిమానే ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ లో అవకాశం రావడంపై సంతోషం వ్యక్తం చేసింది. అలాగే తెలుగు కుర్రాళ్లు తనని ఎలా పిలుస్తారో కూడా గుర్తు చేసుకుంది. 'హైదరాబాద్ కి ఎప్పుడొచ్చినా ఇక్కడ ఆడియన్స్ అంతా బుజ్జి, కన్నా అంటూ పిలుస్తున్నారు. బహుశా లవ్ టుడే లో నేను పోషించిన పాత్ర ప్రభావం అనుకుంటా. అలా పిలవడం నాకెంతో సంతోషాన్నిస్తుంది. తొలి సినిమాతోనే నన్ను గుర్తు పెట్టుకుని అలా పిలిచారంటే నన్నెంత అభిమానిస్తున్నారు? అన్నది అర్ధమవుతుంది. 'సింగిల్' సెట్ లో వీలైనంత వరకూ తెలుగులోనే మాట్లాడటానికి ప్రయత్నించా. భాష పూర్తిగా నేర్చుకోవాలి. తెలుగు చాలా అందమైన భాష' అంటోంది. నటిగా ఇవానా కెరీర్ మాలీవుడ్ లో మొదలైంది. 'మాస్టర్స్' సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టింది. అటుపై మాలీవుడ్ లో రెండు మూడు సినిమాలు చేసి సక్సెస్ లు అందుకుంది. అనంతరం అమ్మడు కోలీవుడ్ కి ప్రమోట్ అయింది. కోలీవుడ్ లో రెండు సినిమాల తర్వాత 'లవ్ టుడే'లో నటించింది. ఈ సినిమా మంచి విజయంసాధించ డంతో తమిళ్ తో పాటు తెలుగులోనూ గుర్తింపు దక్కింది. ఆ మధ్య రిలీజ్ అయిన 'డ్రాగన్' లోనూ గెస్ట్ రోల్ పోషించింది. కనిపించింది కొన్ని నిమిషాలైనా ఇవానా రాకతో థియేటర్లు ఒక్కసారిగా మోతెక్కాయి. 'లవ్ టుడే' కాంబినేషన్ మళ్లీ స్క్రీన్ పై కనిపించడంతోనే ఆ రేంజ్ లో రెస్పాన్స్ వచ్చింది.

# చిరు- రావిపూడి.. ఆ హీరోయిన్ ఫిక్స్ అయినట్లే?



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్లో ఓ మూవీ తెరకెక్కేందుకు రంగం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం సినిమా లాంఛనంగా స్టార్ట్ అవ్వగా.. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ను మొదలుపెట్టనున్నారు మేకర్స్. అందుకు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నారు. షూటింగ్ లొకేషన్స్ తో పాటు క్యాస్టింగ్ ను ఫిక్స్ చేస్తున్నారని తెలుస్తోంది. అదే సమయంలో సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉండనున్నట్లు సమాచారం. అందులో ఓ హీరోయిన్ రోల్ కోసం స్టార్ నటి నయనతారను రంగంలోకి దించేందుకు మేకర్స్ ట్రై చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపినట్లు తెలిసింది.అయితే రెమ్యునరేషన్ విషయంలో ఇంకా చర్చలు కొలిక్కి రాలేదని సమాచారం. దీంతో నయనతార ఇంకా ఓకే చెప్పారో లేదో ఇంకా తెలియదు. అదే సమయంలో అంతా అనుకున్నట్టు జరిగితే చిరు, నయన్ కాంబినేషన్ లో ఇది హ్యాట్రిక్ మూవీ అవుతుంది. ఇప్పటికే వారిద్దరూ సైరా నరసింహారెడ్డి, గాడ్ ఫాదర్ సినిమాల్లో కలిసి నటించారు. సైరా నరసింహారెడ్డిలో చిరు భార్యగా నటించారు నయన్. కానీ ఆ మూవీ అప్పట్లో యావరేజ్ గా నిలిచింది. ఆ తర్వాత గాడ్ ఫాదర్ లో చెల్లిగా యాక్ట్ చేసిన విషయం తెలిసిందే. దాదాపు చాలా ప్రాంతాల్లో మూవీ ఆకట్టుకున్నా కొందరికి మాత్రం ఎక్కలేదు. దీంతో ఇప్పుడు ఆ కాంబో సూపర్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ అంతా ఆశిస్తున్నారు. కానీ హీరోయిన్ గా నయన్ పేరును అధికారికంగా మేకర్స్ అనౌన్స్ చేయలేదు. కాబట్టి ఇంకా వెయిట్ చేయాల్సిందే. అయితే అంతక ముందు హీరోయిన్ గా సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ పేరు వినిపించింది. కానీ అది నిజం కాదని తెలుస్తోంది. నయన్ కాకుండా మరో యంగ్ హీరోయిన్ ను మేకర్స్ ఫిక్స్ చేయనున్నారని సమాచారం. ఇక మూవీ విషయానికొస్తే.. ఎలిమెంట్స్ తో కూడిన కథతో అనిల్ రావిపూడి తెరకెక్కించనున్నారు. సినిమాలో శివ శంకర వరప్రసాద్ గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో సందడి చేయనున్నారు. స్టార్ హీరో విక్టరీ వెంకటేశ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతమంది స్తుండగా.. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# వీకెండ్ పార్టీ.. హాలీవుడ్ దిగ్గజాలతో రానా

టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి.. అటు నటుడిగా.. ఇటు నిర్మాతగా మంచి జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. అదే సమయంలో వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. రీసెంట్ గా తన సతీమణి మిహీకా బజాజ్ తో కలిసి అమెరికా వెకేషన్ కు వెళ్లారు. అందుకు సంబంధించిన పిక్స్ ను ఇప్పటికే మిహీకా షేర్ చేశారు. అయితే తాజాగా మియామి గ్రాండ్ ప్రిక్స్ ఈవెంట్ కు రానా హాజరయ్యారు. ఆ సమయంలో హాలీవుడ్ సంగీత దిగ్గజాలైన 50 సెంట్, ఆస్కార్ విజేత గూడింగ్ జూనియర్ తో ముచ్చటించారు. లోకా లోకా సంస్థ సహ వ్యవస్థాపకులైన రానాతో పాటు అనిరుధ్ రవిచందర్, హర్ష వడ్లమూడి కూడా ఈవెంట్ కు వెళ్లారు. అందుకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. వైట్ కలర్ డ్రెస్ వేసుకున్న రానా.. బ్లాక్ గాగుల్స్ పెట్టుకుని స్టైలిష్ లుక్ లో సందడి చేశారు. అయితే అమెరికా మార్కెట్ లో తమ సంస్థ విస్తరణ కోసమే ఆ ఈవెంట్ కు వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు ఫ్యాన్స్, నెటిజన్లు తెగ రెస్పాండ్ అవుతున్నారు. పిక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. ఆల్ రౌండర్ రానా అన్న అంటూ కొనియాడుతున్నారు. అయితే లీడర్ మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు రానా. ఆ తర్వాత బాహుబలి మూవీతో దేశవ్యాప్తంగా మంచి పేరు సంపాదించుకున్నారు. అనంతరం అటు హీరోగా.. ఇటు సపోర్టింగ్ రోల్స్ చేస్తూ సూపర్ క్రేజ్ దక్కించుకున్నారు. అదే సమయంలో నిర్మాతగా చిన్న చిత్రాలను ఎంకరేజ్ చేస్తూ సినీ ప్రియులను మెప్పిస్తున్నారు. పలు సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తూ అలరిస్తున్నారు. రీసెంట్ గా అరుదైన ఘనత కూడా సాధించిన విషయం తెలిసిందే. రెజిల్ మేనియాకు ఆహ్వానం అందుకుని, ఆ ఈవెంట్ లో సందడి చేసిన తొలి భారతీయ నటుడిగా రానా నిలిచారు. అది ఎప్పటికీ మరిచిపోలేని అనుభూతి అంటూ కూడా ఆనందం వ్యక్తం చేశారు. చిచిఇ (వరల్డ్ రెజిలింగ్ ఎంటర్టైన్మెంట్) మన బాల్యంలో ఓ భాగమని అన్నారు. కానీ దాన్ని ఇప్పుడు ప్రత్యక్షంగా చూడడం చాలా ఆనందంగా ఉందని రానా చెప్పారు. చిచిఇ, తాను నటించిన రానా నాయుడు వెబ్ సిరీస్.. రెండూ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్నందుకు హ్యాపీ అని పేర్కొన్నారు. ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు రానా. రానా నాయుడు సిరీస్ తో పాటు పలు ప్రాజెక్టుల్లో నటిస్తున్నారు.



## ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తా

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్




ఎమ్మిగనూరు(విజయ సారథి)ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు గుర్తింపు తెచ్చేందుకు తాను కృషి చేస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని బనవాసిలో ఎంఎస్ఎంఈ మెగా టెక్స్ టైల్స్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, సవితమ్మలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో టెక్స్ టైల్స్ పార్క్ తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్‌ను ఏర్పాటుచేసే దిశలో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఎమ్మిగనూరు ఎంఎస్ఎంఈ పార్కులో పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాను పూర్తిగా సహకరిస్తానన్నారు. ముందుగా ఎకో సిస్టం తయారుచేస్తే తర్వాత పరిశ్రమలు తరలివస్తాయన్నారు. ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలతో తయారుచేసే శాలువాలను టిటిడిలో ఉపయోగించుకునేలా మాట్లాడతానని చెప్పారు. తన శాఖలో సైతం వీటిని ఉపయోగిస్తానని చెప్పారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు మా ప్రభుత్వం కొనసాగితే రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ముందు వరుసలో ఉంటుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు.

## సజావుగా ఏపిపిఎస్సి గ్రూప్-ఎ మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం(విజయ సారథి):ఏపిపిఎస్సి గ్రూప్-ఎ మెయిన్స్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న ఏపిపిఎస్సి గ్రూప్-ఎ మెయిన్స్ పరీక్షలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏపిపిఎస్సి గ్రూప్-ఎ మెయిన్స్ పరీక్షలు ఈనెల 03 నుండి 09 వరకు ప్రతిరోజు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతోందని, పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్ష కేంద్రానికి 234 మంది అభ్యర్థులను కేటాయించగా, 149 మంది హాజరుకాగా, 85 మంది గైర్హాజరయ్యారు. శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రానికి 360 మంది అభ్యర్థులను కేటాయించగా, 232 మంది హాజరుకాగా, 128 మంది గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, కెఆర్ఆర్సి ఎస్డిసి తిప్పేనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) మంగళవారం కళారాధన మ్యూజిక్ అండ్ డాన్సు అకాడమీ, విశాఖపట్నం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక ప్రార్థన, శ్రీవిఘ్నరాజంభజే, శివపాదమంజీరనాదం, శివ తాండవం, శంభో శివ శంభో, పార్వతీ కల్యాణం తదితర గీతాలకు సువర్చల, లక్ష్మీతన్మయి, దీక్షిత, రాక్షిత, స్నేహలత, అక్షయ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ నిర్వహించబడుతున్నాయి. పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు





# అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకలకు విస్తరిస్తాం

### సర్వజనాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం

### ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం(విజయ సారథి):అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా త్వరలో విస్తరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సప్తగిరి క్యాంపర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సప్తగిరి క్యాంపర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే సర్వజనాసుపత్రితో పాటు సిడి హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో 25 లక్షలతో ఆర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీల్ చైర్లు, ఫ్యాన్లు, కూలర్లు తదితర వాటిని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వాటిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి



చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు అనంతపురం సర్వజనాసుపత్రిలో అవసరమైన భవనాల నిర్మాణానికి 38 కోట్ల తో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వైద్య ఆరోగ్యశాఖ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, వైద్యాధికారులు, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ



శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళ వారం ఆలయప్రాంగణ ంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్నస్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్నిచేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. ఇది జరుగుతుచివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం మంగళవారం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి



ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## న్యాయ విజ్ఞాన సదస్సు- ఈ శ్రమ కార్డుల పంపిణీ




కడప(విజయ సారథి): మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ లోపుసేవాధికార సంస్థ, కడప వారు అసంఘటిత కార్మికుల అవగాహన కార్యక్రమాల సందర్భంగా న్యాయ సేవాసదన్, కడప నందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల/వ్యవసాయ కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. జిల్లావ్యాప్తంగా 1-5-2025 నుండి 5-5-2025 (5 రోజులలో) జిల్లా వ్యాప్తంగా 46 అవగాహన కార్యక్రమాలు జరిగాయి ఈ సందర్భంగా 1648 అసంఘటిత కార్మికులు లబ్ధి పొందారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఐదు రోజులలో 203 ఈ శ్రమ కార్డులను రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. తద్వారా అసంఘటిత కార్మికులకు లబ్ధి చేకూరడం జరిగినది. అనంతరం 22 మంది అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ కార్డులను గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప గౌరవ డాక్టర్ సి.యామిని గారు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ కడప, రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కడప, ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా కడప, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కడప, కడప మేనేజర్ మున్సిపల్ కార్పొరేషన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కడప, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కడప, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారులు చింతకొమ్మదిన్నె వల్లూరు పెండ్లిమర్రి చెన్నూరు, డిస్టిక్ ఆఫీసర్ కడప మరియు వివిధ రంగాల అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓలు, తహాశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటిగ్రేటెడ్ రూరల్ ఎనర్జీ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ భూముల స్థలసేకరణపై ఆర్డీఓలు, తహాశీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, ఆత్మకూర్, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూముల స్థల సేకరణ చేపట్టాలని ఆర్డీఓలను, తహాశీల్దార్లను ఆదేశించారు. పాణ్యం, సుగాలిమెట్ట ప్రాంతాలలో 50 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, డోన్ మండలం ఉంగరాలగుట్ట ప్రాంతంలో కూడా 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని సంబంధిత ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ పార్క్ల ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాల పై ఎపిఐఐసి జోనల్ మేనేజర్ తో కలిసి పరిశీలించాలని నంద్యాల, డోన్ ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఆత్మకూరు మండలంలో కూడా ప్రభుత్వ భూములు 2.5 ఎకరాల మేర ఉంటే పరిశీలించాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు. రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలో 5 వేల ఎకరాలను గుర్తించి నివేదికలు ఇవ్వగా అందులో 765 ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి రిలయన్స్ సంస్థ నుండి అంగీకారం రావడం జరిగిందన్నారు. అందులో గడివేములలో 300 ఎకరాలు, చాగలమర్రిలో 105 ఎకరాలు, రుద్రవరంలో 190 ఎకరాలు, ఆళ్లగడ్డలో 170 ఎకరాలు ఉన్నాయని, సదరు భూముల్లో ఎలాంటి ఆక్రమణలు వున్నా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. పిఎం కుసుమ్ సంబంధించి పాణ్యం, నంద్యాల, గోస్పాడు, జూపాడుబంగ్లా, భానుముక్కల, ప్యాపిలి మండలాల్లో 10 ఎకరాల మేరకు ప్రభుత్వ భూములు పరిశీలించి సబ్ స్టేషన్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com